గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 208, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, గురువారం - 314 - సెప్టెంబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# విజయవాడ వరదలపై రేవంత్ రెడ్డి.. తప్పు ఎవరిది

- **5,458 కోట్ల రూపాయల మేర నష్టం సంభవించింది**
- **రెండు రాష్ట్రాల్లో వరద నష్టాల గురించి అంచనా వేస్తే ఎక్కడ ఎక్కువ జరిగిందనేది తెలుస్తుంది**
- **అటు ఏపీలో, ఇటు తెలంగాణలో భారీ వర్షాలు, వరదల వల్ల ఎంత మేర నష్టం జరిగింది**
- **దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలనీ కేంద్రానికి విజ్ఞప్తి**
- **వరదల వల్ల ఏపీలో భారీగా నష్టం జరగడం బాధాకరమని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.**

హైదరాబాద్ : కనివినీ ఎరుగని విధంగా సంభవించిన విపత్తు.. రెండు తెలుగు రాష్ట్రాలను అల్లకల్లోలానికి గురి చేసింది. అతి భారీ వర్షాల వల్ల ఏపీ, తెలంగాణ దారుణంగా దెబ్బతిన్నాయి. పలు ప్రాంతాలు నీట మునిగాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా ఉండట్లేదు. నదులు, చెరువులు ఏకం అయ్యాయి. జనావాసాలన్నీ జలమయం అయ్యాయి. ప్రత్యేకించి- రాజధాని అమరావతి మొత్తం నీట మునిగింది. విజయవాడలో ఇదే పరిస్థితి నెలకొంది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో వరద ఉధృతి నెలకొంది. వేలాదిమందిని ముంపు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రదేశాలకు తరలించారు అధికారులు. అదే తరహా పరిస్థితులు తెలంగాణలోనూ ఏర్పడ్డాయి. ప్రత్యేకించి- ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సూర్యాపేట్ జిల్లాలు దారుణంగా దెబ్బతిన్నాయి. విజయవాడలో బుడమేరు తరహాలోనే ఖమ్మంలో మున్నేరు వాగు పొంగిపొర్లింది. ఈ నగరాన్ని ముంచెత్తింది. మున్నేరు ఉధృతికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. గతంలో ఎప్పుడూ లేనివిధంగా గరిష్ఠంగా 28 అడుగుల ఎత్తులో మున్నేరు వాగు ప్రవహించింది. రెండో ప్రమాద హెచ్చరికను సైతం జారీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీని ధాటికి సగం ఖమ్మం నీట మునిగింది. ప్రకాశ్ నగర్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. నగరం నడిబొడ్డున అయిదు అడుగుల నీరు ప్రవహిస్తోంచిందంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా జిల్లాల్లో పర్యటించారు. వరద సహాయక, పునరావాస చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్లతో సమావేశం అయ్యారు. 5,458 కోట్ల రూపాయల మేర నష్టం సంభవించిందని, దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలనీ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఏపీ వరదలపై రేవంత్ రెడ్డి స్పందించారు. ఖమ్మం, ఉమ్మడి కృష్ణా జిల్లాలు కవల పిల్లలాంటివని వ్యాఖ్యానించారు. ఈ రెండు జిల్లాల్లో ఒకేరకమైన తీవ్రతతో కూడిన వర్షం పడిందని, ఒకే రకమైన వరద ప్రభావిత పరిస్థితులు నెలకొన్నాయని గుర్తు చేశారు. అటు ఏపీలో, ఇటు తెలంగాణలో భారీ వర్షాలు, వరదల వల్ల ఎంత మేర నష్టం జరిగిందనేది అంచనా వేయాలని రేవంత్ రెడ్డి అన్నారు. తాము ప్రతి క్షణం అప్రమత్తతతో ఉంటూ పని చేశామని చెప్పారు. రెండు రాష్ట్రాల్లో వరద నష్టాల గురించి అంచనా వేస్తే ఎక్కడ ఎక్కువ జరిగిందనేది తెలుస్తుందని అన్నారు. వరదల వల్ల ఏపీలో భారీగా నష్టం జరగడం బాధాకరమని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నష్టం జరిగినా, తాము ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పని చేశామని ఆయన పునరుద్ఘాటించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత అప్రమత్తంగా ఉందనేది.. ఏపీలో జరిగిన వరద నష్టం గురించి అంచనా వేస్తే సరిపోతుందని అన్నారు.



## హైడ్రా పేరుతో డబ్బులు వసూలు చేస్తే సమాచారం ఇవ్వండి



- పాత నోటీసులు చూపించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు
- పలుచోట్ల బాధితులు ఫిర్యాదులు చేశారన్న ఏసీబీ
- డబ్బులు డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచన

హైదరాబాద్ : హైడ్రా అధికారులమని చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) తెలిపింది.

## రాహుల్ గాంధీతో వినేశ్ ఫోగాట్ భేటీ.. హరియాణా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామం



- వినేశ్, బజరంగ్ పూనియా కాంగ్రెస్ లో చేరతారంటూ ప్రచారం
- అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారని ఊహాగానాలు
- ప్యారిస్ ఒలింపిక్స్ లో అద్భుత ప్రదర్శన చేసిన ఫోగాట్

## వరద బాధితులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీల నెల జీతం విరాళం

- వరద బాధితులను ఆదుకోవాలని కేసీఆర్ నిర్ణయించారన్న హరీశ్ రావు
- సర్వం కోల్పోయిన ప్రజలకు అండగా నిలవాలని నిర్ణయించినట్లు వెల్లడి
- బాధితులను ఆదుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని సూచన


వివరాలు 2లో..

## ప్రభాస్, రామ్ చరణ్, నారా భువనేశ్వరిలకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణలో వరద బీభత్సం
- లక్షలాది మందిపై వరద ప్రభావం
- ఉదారంగా స్పందించిన సినీ హీరోలు, ఇతర రంగాల ప్రముఖులు

హైదరాబాద్ : తెలంగాణలో ఇటీవల కురిసిన వర్షాలకు వరద బీభత్సం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, చిత్ర పరిశ్రమ ఉదారంగా స్పందించింది. అగ్ర హీరోలు భారీ విరాళాలతో ముందుకు వచ్చారు. ప్రభాస్ రూ.1 కోటి, మెగాస్టార్ చిరంజీవి రూ.50 లక్షలు,


వివరాలు 2లో..

## జోగి రమేశ్ కు షాకిచ్చిన ఏపీ హైకోర్టు..ముందస్తు బెయిల్ కు నో



- వైసీపీ నేతల పిటిషన్ ను కొట్టేసిన హైకోర్టు
- చంద్రబాబు ఇంటిమీద దాడి కేసులో మాజీ మంత్రి పిటిషన్
- సుప్రీంకోర్టులో అప్పీల్ కోసం కోర్టుకు విజ్ఞప్తి చేసిన లాయర్
- మంగళగిరి టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో అవినాశ్ పిటిషన్

# చంద్రబాబే కారణం
## వరదలపై జగన్ తాజా అల్టిమేటం..!!

- మరణించిన కుటుంబాలకు రూ 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని జగన్ డిమాండ్
- బాధితులను పరామర్శించిన మాజీ సీఎం జగన్
- వరద వస్తే ఎక్కడా రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేయలేదు
- తమ హాయంలో వరదలు వస్తే వాలంటీర్ వ్యవస్థతో సేవలు అందిచాము


2లో

**అమరావతి** : విజయవాడ వరదలకు ముఖ్యమంత్రి చంద్రబాబే కారణమని మాజీ సీఎం జగన్ ఆరోపించారు. ముందుగా వర్షాలపై హెచ్చరికలు ఉన్నా సమీక్షలు చేయకుండా..యంత్రాంగాన్ని అప్రమత్తం చేయకుండా ఆయన నిర్లక్ష్యం చేసారని విమర్శించారు.తన ఇంట్లోకి నీరు రావటంతోనే కలెక్టరేట్ లో బస చేసి

## నారా లోకేశ్ కు చంద్రబాబు కీలక ఆదేశాలు


వివరాలు 2లో..

**అమరావతి** : విజయవాడను ముంచెత్తిన బుడమేరు గండ్లను పూడ్చివేసే కార్యక్రమాలను పర్యవేక్షించాలని మంత్రి నారా లోకేశ్ ను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు నారా లోకేశ్ రంగంలోకి దిగారు. బుడమేరు కుడివైపు, ఎడమవైపు పడిన గండ్ల గురించి అధికారులను అడిగి వివరాలను లోకేశ్ తెలుసుకున్నారు. గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. లోకేశ్ పర్యవేక్షణలో విజయవాడలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సీఎం ఆదేశాల మేరకు లోకేశ్ బుడమేరు వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. విజయవాడలో వరద ప్రభావానికి గురైన 36 వార్డుల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు స్వయంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నిన్న రాత్రి, ఈ ఉదయం ఎగువన కురిసిన వర్షాల వల్ల బుడమేరుకు 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తోంది.

- బుడమేరు గండ్లను పూడ్చే కార్యక్రమాలను పర్యవేక్షించాలని చంద్రబాబు ఆదేశం
- గండ్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్న లోకేశ్
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న లోకేశ్

# విజయవాడను ముంచింది ఆ నీరే

- వరద ప్రాంతాల్లో బోట్లకు ఎవరూ డబ్బులు ఇవ్వవద్దని చంద్రబాబు సూచన
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు అందించాలని ఆదేశాలు
- అటు కృష్ణా నది, ఇటు బుడమేరు రెండూ కలిసి విజయవాడను ముంచెత్తాయి



## మృతదేహాలు కనిపిస్తే అధికారులకు చెప్పాలని చంద్రబాబు సూచన

**అమరావతి** : వరద బాధితులందరికీ న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. నేడు ఉదయానికి వరద పూర్తిగా తగ్గిపోతుందని చెప్పారు.

## ప్రభాస్, అల్లు అర్జున్ ఉదారత.. భారీ విరాళాలు ప్రకటించిన స్టార్స్!


2లో

- భారీ వర్షాల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలు అస్తవ్యస్తం
- వరద బాధితులకు టాలీవుడ్‌కి చెందిన ప్రముఖుల ఆపన్నహస్తం
- ఇప్పటికే చిరు, ఎన్టీఆర్, మహేశ్ బాబు సహా ఇతర నటీనటుల విరాళాలు
- ఇప్పుడు ప్రభాస్ రూ.2కోట్లు, బన్నీ రూ.కోటి విరాళం

## ఇప్పుడు అదే విజయవాడకు శాపంగా మారింది

- బుడమేర 90 శాతం ఆక్రమణకు గురైందన్న పవన్ కల్యాణ్
- క్లిష్ట పరిస్థితుల్లో చంద్రబాబు సమర్థవంతంగా పని చేస్తున్నారని కితాబు
- వైసీపీ నేతలు విమర్శలు మాని సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచన


వివరాలు 2లో..

**అమరావతి** : బుడమేరులోని 90 శాతం ఆక్రమణకు గురైందని, ఇదే ఇప్పుడు విజయవాడకు శాపంగా మారిందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు సమర్థవంతంగా పని చేస్తున్నారని కితాబునిచ్చారు. ఈ

## హైడ్రా పేరుతో డబ్బులు వసూలు చేస్తే సమాచారం ఇవ్వండి

మొదటి పేజి తరువాయి

హైడ్రా అధికారులమని చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) తెలిపింది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. గత కొన్నిరోజులుగా హైడ్రా కూల్చివేతలు చేపడుతోంది. ఇదే సమయంలో పాత నోటీసులను చూపించి కొంతమంది తాము హైడ్రా అధికారులమని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వీటిపై ఏసీబీ స్పందించింది. కొందరు ప్రయివేటు వ్యక్తులు, ప్రభుత్వ అధికారులు హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, హైడ్రా అధికారులమని పాత నోటీసులు చూపించి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు గుర్తించామని ఏసీబీ తెలిపింది. ఇలాంటి ఘటనలపై పలుచోట్ల బాధితులు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పేర్కొంది. తమ దృష్టికి తీసుకువచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపింది.

## రాహుల్ గాంధీతో వినేశ్ ఫోగాట్ భేటీ..
## హరియాణా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామం

**న్యూఢిల్లీ, :** ప్యారిస్ ఒలింపిక్స్ లో అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ అధిక బరువు కారణంగా అనర్హతకు గురైన స్టార్ అథ్లెట్, రెజ్లర్ వినేశ్ ఫోగాట్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వనున్నారా.. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారా.. అంటే అవుననే వినిపిస్తోంది. రెజ్లర్లు వినేశ్ ఫోగాట్, బజరంగ్ పూనియా ఎన్నికల బరిలోకి దిగనున్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇందుకు తగ్గట్లే వారిరువురూ బుధవారం ఉదయం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాహుల్ గాంధీతో కలిసి వినేశ్, బజరంగ్ దిగిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొని ఢిల్లీకి తిరిగి వచ్చిన వినేశ్ ఫోగాట్ కు ఢిల్లీ ఎయిర్ పోర్టులో కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ హుడా స్వాగతం పలికారు. అంతకుముందు కూడా వినేశ్‌ను రాజ్యసభకు పంపాలంటూ కొంతమంది కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. దీంతో రెజ్లర్ల రాజకీయ ఎంట్రీపై జరుగుతున్న ప్రచారం నిజమేనని పలువురు చెబుతున్నారు. రెజ్లర్లు ఇద్దరూ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వినేశ్ ను పార్టీలో చేర్చుకుని హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. గతేడాది బీజేపీలో చేరి ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసిన బబితా ఫోగాట్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో బబితను మరోమారు పోటీ చేయించాలని బీజేపీ అధిష్ఠానం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో బబితకు పోటీగా వినేశ్ ను నిలబెట్టాలని కాంగ్రెస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే, రాహుల్ గాంధీతో రెజ్లర్ల భేటీకి సంబంధించిన వివరాలను అటు కాంగ్రెస్ పార్టీ కానీ, ఇటు వినేశ్, బజరంగ్ పూనియా కానీ బయటపెట్టలేదు. మరోవైపు, హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ఎంపిక చేసే విషయంపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. దీనిపై సోమవారం భేటీ అయిన పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ.. 34 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఒకటి, రెండు రోజుల్లో అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తో పొత్తు పెట్టుకునే విషయాన్ని పరిశీలించాలంటూ రాహుల్ గాంధీ పార్టీకి సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. పొత్తుపై రెండు పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

## వరద బాధితులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,
## ఎంపీల నెల జీతం విరాళం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో వరద బాధితులకు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు విరాళం ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రకటించారు. వరద బాధితులను ఆదుకోవాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని, అందులో భాగంగా తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వరదల వల్ల సర్వం కోల్పోయి ఇబ్బందిపడుతున్న ప్రజలకు అండగా నిలవాలని, ఇప్పటికే బీఆర్ఎస్ పక్షాన సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనికి తోడుగా బీఆర్ఎస్ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యుల ఒక నెల జీతాన్ని వారికి అందించనున్నామన్నారు. ప్రజల కష్టాల్లో తోడుండే బీఆర్ఎస్ పార్టీ.... ఇప్పుడు కూడా విలయం సృష్టించిన విపత్తులో ప్రజలతో ప్రజల పక్షాన నిలబడిందన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని మాజీ మంత్రి విజ్ఞప్తి చేశారు.

## ప్రభాస్, రామ్ చరణ్, నారా భువనేశ్వరిలకు
## కృతజ్ఞతలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

అగ్ర హీరోలు భారీ విరాళాలతో ముందుకు వచ్చారు. ప్రభాస్ రూ.1 కోటి, మెగాస్టార్ చిరంజీవి రూ.50 లక్షలు, రామ్ చరణ్ రూ.50 లక్షలు, అల్లు అర్జున్ రూ.50 లక్షలు విరాళం ప్రకటించారు. ఏపీ సీఎం చంద్రబాబు అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ వైస్ చైర్ పర్సన్ నారా భువనేశ్వరి రూ.1 కోటి విరాళం ప్రకటించారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో విరాళాలు ప్రకటించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలిచారంటూ కొనియాడారు. కాగా, తెలంగాణ సీఎం సహాయ నిధికి వైజయంతీ మూవీస్ రూ.20 లక్షలు, యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ రూ.15 లక్షలు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ రూ.10 లక్షలు కూడా విరాళాలు అందించారు. వీరందరికీ కూడా సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## జోగి రమేశ్ కు షాకిచ్చిన ఏపీ హైకోర్టు..
## ముందస్తు బెయిల్ కు నో

**అమరావతి :** చంద్రబాబు నివాసంపై గతంలో దాడి చేసిన కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ తో పాటు పలువురు వైసీపీ నేతలకు ఏపీ హైకోర్టు షాకిచ్చింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం వారు దరఖాస్తు చేసిన పిటిషన్ ను కొట్టేసింది. దీంతో రెండు వారాల పాటు తమ నేతలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ వైసీపీ నేతల తరపున వాదిస్తున్న లాయర్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టులో అప్పీల్ చేసేందుకు అనుమతించాలని కోరారు. అయితే, దీనిపై విచారణ చేపట్టే అంశాన్ని మధ్యాహ్నం పరిశీలిస్తామంటూ న్యాయమూర్తి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నివాసంపై దాడి జరిగింది. దీనిపై చంద్రబాబు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసు విచారణకు రాగా.. అరెస్టు నుంచి రక్షణ కోరుతూ మాజీ మంత్రి జోగి రమేశ్, టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, నందిగం సురేష్, దేవినేని అవినాశ్ తదితర వైసీపీ నేతలు కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. మంగళగిరిలోని టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేతలకు హైకోర్టు స్వల్ప ఊరట కల్పించింది. నిందితుల విషయంలో తొందరపాటు చర్యలు వద్దంటూ ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది.

## ఇప్పుడు అదే విజయవాడకు శాపంగా మారింది

మొదటి పేజి తరువాయి




ఈ వయస్సులో కూడా జేసీబీలు, ట్రాక్టర్లను ఎక్కి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన బాగా పని చేస్తుంటే ప్రశంసించాల్సింది పోయి వైసీపీ నేతలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ముందు సహాయక చర్యల్లో పాల్గొని, ఆ తర్వాత విమర్శలు చేయాలని వైసీపీ నేతలకు సూచించారు. తాను వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించకపోవడంపై పవన్ కల్యాణ్ వివరణ ఇచ్చారు. తాను ఆ ప్రాంతాలకు వెళ్తే సహాయక చర్యలకు ఇబ్బందులు వస్తాయన్నారు. అధికార యంత్రాంగంపై ఒత్తిడి ఉంటుందని చెప్పడం వల్ల తాను వెళ్లడం లేదన్నారు. తాను పర్యటించకపోవడంపై వైసీపీ నేతలు విమర్శలు చేయడం సరికాదన్నారు. వైసీపీ నేతలు తనతో వస్తానంటే తన కాన్వాయ్‌లోనే తీసుకు వెళ్తానన్నారు. అప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలని వ్యాఖ్యానించారు. ఇది ఏ ఒక్కరి సమస్య కాదని, రాష్ట్రానికి చెందిన అంశమన్నారు. కాబట్టి వైసీపీ నేతలు సహాయం చేసిన తర్వాత మాట్లాడాలని హితవు పలికారు. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నట్లు తెలిపారు. సహాయక చర్యల్లో పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది కూడా పాల్గొంటుందన్నారు. 175 బృందాలు విజయవాడ పట్టణ ప్రాంతంలో పని చేస్తున్నట్లు తెలిపారు. వరద ప్రభావం లేని జిల్లాల నుంచి 900 మంది పారిశుద్ధ్య కార్మికులు వచ్చారన్నారు. వరదల కారణంగా ఎక్కువగా ఎన్టీఆర్ జిల్లా దెబ్బతిన్నట్లు చెప్పారు. 26 ఎన్డీఆర్ఎఫ్, 24 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పని చేస్తున్నాయన్నారు. నేవీ నుంచి 2, ఎయిర్ ఫోర్స్ నుంచి 4 హెలికాప్టర్ల ద్వారా ఆహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

# చంద్రబాబే కారణం వరదలపై జగన్ తాజా అల్టిమేటం..!!

మొదటి పేజి తరువాయి




యంత్రాంగాన్ని అప్రమత్తం చేయకుండా ఆయన నిర్లక్ష్యం చేసారని విమర్శించారు. తన ఇంట్లోకి నీరు రావటంతోనే కలెక్టరేట్ లో బస చేసి ప్రజల కోసం ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పటంతో పాటుగా మరణించిన కుటుంబాలకు రూ 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని జగన్ డిమాండ్ చేసారు.

జగన్ పర్యటన

విజయవాడ రాజరాజేశ్వరి నగర్ లో మాజీ సీఎం జగన్ పర్యటించారు. బాధితులను పరామర్శించారు. వరద అంచనాలో..సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలమైందని జగన్ ఆరోపించారు. చంద్రబాబు తన ఇంటి వద్దకు వరద నీరు రాకుండా అడ్డుకొనేందుకు అర్ధరాత్రి బుడమేరు వరద నీటిని విజయవాడ వైపు మళ్లించారని విమర్శించారు. తన ఇంట్లో నీరు వస్తే వచ్చి కలెక్టరేట్ లో పడుకున్నారని వ్యాఖ్యానించారు. ఇంత వరద వస్తే ఎక్కడా రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేయలేదన్నారు. తన తప్పులను కప్పి పుచ్చుకోవటానికి అధికారుల పైన నెపం మోపుతున్నారని విమర్శించారు.

చంద్రబాబు వైఫల్యం

గత బుధవారం నుంచి తుఫాను పైన హెచ్చరికలు వస్తే చంద్రబాబు సమీక్షలు ఎందుకు చేయలేదని జగన్ నిలదీసారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి సామర్ధ్యం పైన ఎప్పటికప్పుడు సమాచారం వస్తుందని..వస్తున్న వరద ఆధారంగా ముందస్తు నిర్ణయాలు ఎందుకు లేవని ప్రశ్నించారు.ముందస్తుగానే అధికార యంత్రాగానికి బాధ్యతలు అప్పచెప్పి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. చంద్రబాబు తన ఒప్పుకొని బాధిత కుటుంబలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. తమ హాయంలో వరదలు వస్తే ఆర్బాటాలకు పోకుండా అధికారులు, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థతో సేవలు అందిచామన్నారు.

రూ 25 లక్షలు ఇవ్వాలి

బుడమేరు మీద వెలగేరు రెగ్యులేటరీ మీద లాక్స్ ఎవరి ఆదేశాలతో ఎత్తారో చెప్పాలని జగన్ డిమాండ్ చేసారు. ఆ కారణంగానే విజయవాడకు వరద వచ్చిందనన్నారు. చంద్రబాబు కారణంగానే 32 మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. గతంలో ప్రచారం కోసం రాజమండ్రిలో పుష్కరాల సమయంలో 29 మందిని బలి గొన్నారని గుర్తుచేసారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వచ్చిన వరదలు కావటంతో ప్రాణాలు కోల్పోయిన ప్రతీ కుటుంబానికి రూ 25 లక్షల పరిహారం...నష్టపోయిన ప్రతీ ఇంటికి రూ 50 వేలు ఇవ్వాలని జగన్ డిమాండ్ చేసారు.

# విజయవాడను ముంచింది ఆ నీరే




**అమరావతి :** వరద బాధితులందరికీ న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. నేడు ఉదయానికి వరద పూర్తిగా తగ్గిపోతుందని చెప్పారు. వైసీపీ నేతలు తప్పులు చేసి తమ పైన ఎదురుదాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమరావతి మునిగిపోయిందనే తప్పుడు ప్రచారం సరికాదన్నారు. తమ ఇంటికి నీళ్లు వచ్చాయని విమర్శలు చేస్తున్నారని..అన్ని చోట్ల వచ్చినట్లే తమ ఇంటికి నీళ్లు వచ్చాయి.. వెళ్లాయని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

మా ఇంట్లో నీరు వచ్చి వెళ్లింది

విజయవాడలో సహాయక చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. 7 లక్షలమందికి సరఫరా చేసినప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు వస్తాయన్నారు. ఇలాంటి విపత్తును తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని వివరించారు. వరద ప్రాంతాల్లో బోట్లకు ఎవరూ డబ్బులు ఇవ్వవద్దని చంద్రబాబు సూచించారు. తక్కువ ధరకే కూరగాయలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. విపత్తు సమయంలో మానవత్వం చూపించాలని కోరారు. మృతదేహాలు కనిపిస్తే అధికారులకు చెప్పాలని చంద్రబాబు సూచించారు.

విమర్శలు సరికాదు

విజయవాడకు బుడమేరు చాలా సమస్యగా తయారైందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్న చిన్న వాగులన్నీ కలిసి బుడమేరు పెద్దదిగా మారిందని చెప్పారు. బుడమేరును గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. అటు కృష్ణా నది, ఇటు బుడమేరు రెండూ కలిసి విజయవాడను ముంచెత్తాయన్నారు. సహాయచర్యల్లో 32 మంది ఐఏఎస్‌లు పనిచేస్తున్నారన్నారు. 179 సచివాలయాలకు 179 మంది సీనియర్ అధికారులను ఇన్‌ఛార్జులుగా పెట్టామన్నారు. వరద తగ్గుముఖం పడుతున్నందున బురద తొలగింపు చర్యలు ప్రారంభమయ్యాయని చెప్పారు.

### న్యాయం చేస్తాం

వందకు పైగాఫైరింజన్లు వచ్చి సహాయచర్యల్లో పాల్గొన్నాయని చంద్రబాబు వివరించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు అందించాలని ఆదేశాలిచ్చామని చెప్పారు. సహాయ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి అవసరమొచ్చినా అండగా ఉంటామని భరోసా ఇస్తున్నామన్నారు. బుడమేరు వద్ద గండ్లు పూడిక చర్యలు కొనసాగుతున్నాయని చంద్రబాబు వెల్లడించారు. పూర్తి స్థాయిలో సహాయం అందుతుందని చెప్పలేమని..సాధ్యమైన మేర చేస్తున్నామని స్పష్టం చేసారు.

## ప్రభాస్, అల్లు అర్జున్ ఉదారత..
## భారీ విరాళాలు ప్రకటించిన స్టార్స్!

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్ :** భారీ వర్షాల కారణంగా అస్తవ్యస్తమైన రెండు తెలుగు రాష్ట్రాల వరద బాధితులకు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఆపన్నహస్తం అందిస్తున్నారు. ఇరు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్‌లకు భారీగా విరాళాలు అందిస్తూ ఉదారతను చాటుతున్నారు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి, ఎన్‌టీఆర్, మహేశ్ బాబు సహా ఇతర నటీనటులు విరాళాలు ప్రకటించారు. తాజాగా నటులు ప్రభాస్, అల్లు అర్జున్ సీఎం సహాయనిధికి విరాళాలు ఇచ్చారు. ప్రభాస్ రూ. 2కోట్లు విరాళంగా అందించనున్నట్లు ఆయన టీమ్ తెలిపింది. ఇరు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్‌లకు చెరో రూ. కోటి ఇవ్వనున్నట్లు పేర్కొంది. అలాగే బన్నీ కూడా రెండు రాష్ట్రాలకు కలిపి రూ.కోటి విరాళం ప్రకటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ కష్ట సమయం తొలిగిపోయి, రెండు రాష్ట్రాల ప్రజలు ఆనందంగా ఉండాలని తాను దేవుణ్ని ప్రార్థిస్తున్నానని బన్నీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని చూసి నేను బాధపడ్డాను. ఈ విపత్కర సమయంలో సహాయ చర్యలకు మద్దతుగా రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్‌లకు మొత్తం రూ.కోటి విరాళంగా ఇస్తున్నాను. ఈ విపత్తు నుంచి అందరూ సురక్షితంగా బయటపడాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని అల్లు అర్జున్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

## నారా లోకేశ్ కు చంద్రబాబు కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

విజయవాడలో వరద ప్రభావానికి గురైన 36 వార్డుల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు స్వయంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నిన్న రాత్రి, ఈ ఉదయం ఎగువన కురిసిన వర్షాల వల్ల బుడమేరుకు 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తోంది. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... కొండపల్లి శాంతినగర్ వద్ద ఉన్న చెరువు కట్ట కూడా తెగిందని చెప్పారు. బుడమేరు పరివాహక ప్రాంతంలో ఉన్నవారంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాను జక్కంపూడి కాలనీ, గొల్లపూడి మార్కెట్ యార్డ్ లో వరద బాధితులకు ఆహారాన్ని పంపిణీ చేసే పనుల్లో నిమగ్నమై ఉన్నానని చెప్పారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేయాలని సూచించారు.

## మరో అల్పపీడనం..! ఏపీ, తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన..!

తెలుగు రాష్ట్రాలను వరుణుడు వెంటాడుతున్నాడు. ఇప్పటికే భారీ వర్షాలు, వరదలతో ఏపీ, తెలంగాణ అతలాకుతలం అయ్యాయి. జన జీవనం స్తంభించింది. ఇది చాలదన్నట్లు మరోమారు తెలుగు రాష్ట్రాలకు వాన గండం పొంచి ఉంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడనం, మాన్సూన్ ట్రఫ్ కారణంగా తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు. సెప్టెంబర్ 4, 5 తేదీల్లో రెండు రోజుల పాటు హెవీ, వెరీ హెవీ రెయిన్స్ కురుస్తాయని హెచ్చరికలు జారీ చేశారు. 6,7,8 తేదీల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందన్నారు. సెప్టెంబర్ 10వ తేదీ వరకు వర్షాల ప్రభావం ఉంటుందన్నారు. 5 రోజుల వరకు తెలంగాణ వ్యాప్తంగా కుండపోత వానలు పడొచ్చన్నారు. ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో కుండపోత వానలు కురుస్తాయన్నారు. "నిన్న రాత్రి రెండు జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. సిద్ధిపేట జిల్లాలో అత్యధికంగా 17 సెంటీమీటర్లు, నిజామాబాద్ జిల్లాలో 13 సెంటీమీటర్లు, ఆసిఫాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 7 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. రేపు బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. ప్రస్తుతం తెలంగాణలోని రామగుండం నుండి కళింగపట్నం వరకు మాన్ సూన్ ట్రఫ్ కొనసాగుతోంది. కోస్తాంధ్ర తీరంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం.. రేపటికల్లా అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. దీని కారణంగా రాష్ట్రంలో భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది" అని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు.

ఎల్లో అలర్ట్

డే-1 : భారీ, అతి భారీ వర్షాల అలర్ట్ - కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం. హైదరాబాద్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్ష సూచన.

మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, భద్రాచలం జిల్లాలకు భారీ వర్ష సూచన. మిగతా చోట్ల మోస్తరు, కొన్ని చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం. %ఋఎ% 2-భారీ, అతి భారీ వర్షాల అలర్ట్. ఉత్తర ఈశాన్య జిల్లాలో భారీ వానలు కురిసే అవకాశం.5 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురవనున్న వర్షాలు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఆశకాశం ఉందంది. రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే చాన్స్ ఉందంది. అల్పపీడనం ప్రభావంతో నేటి నుంచి ఉత్తరాంధ్రలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయంది. పల్నాడు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయంది.

### ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..

కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు. అల్లూరి, ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్. సముద్రం అలజడిగా ఉంది. మత్స్యకారులు మూడు రోజులు వేటకు వెళ్ళరాదు" అని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది.

# అమరావతి మునిగిందన్న వాళ్లను పూడ్చిపెట్టాలి

## వరద సహాయక చర్యల్లో చంద్రబాబు ఫుల్ బిజీ
## వరదలపై ప్రజలను భయపెట్టేలా వైసీపీ విష ప్రచారం చేస్తోందని ఆగ్రహం
## ఇలాంటి దుర్మార్గులకు రాష్ట్రంలో ఉండే అర్హత లేదని వ్యాఖ్యలు
## ఇలాంటి వాళ్లను సంఘ బహిష్కరణ చేయాలని పిలుపు



ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడలో వరద సహాయక చర్యల పర్యవేక్షణలో తలమునకలుగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైసీపీపై ధ్వజమెత్తారు. అమరావతి మునిగిందన్న వాళ్లను పూడ్చిపెట్టాలని అన్నారు. వరదలపై వైసీపీ విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే తప్పుడు ప్రచారం చేస్తారా? ఇలాంటి దుర్మార్గులకు రాష్ట్రంలో ఉండే అర్హత ఉందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. రాజకీయ నేరస్తులను, తప్పుడు ప్రచారం చేసేవాళ్లను సంఘ బహిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం పాటుపడుతుంటే రాక్షసుల్లా అడ్డుకుంటున్నారు... ప్రజలకు సేవ చేస్తూనే మరోవైపు రాక్షసులతో పోరాడుతున్నా... క్షమాపణ చెప్పేవరకు వాళ్లను విడిచిపెట్టబోమని స్పష్టం చేశారు. బుడమేరు గండ్లు ఇంకా పూడ్చాల్సి ఉందని చంద్రబాబు వెల్లడించారు. విజయవాడకు బుడమేరు ఓ సమస్యగా మారిందని అన్నారు. కృష్ణా నది కంటే బుడమేరుతోనే విజయవాడకు తీవ్ర నష్టం అని తెలిపారు. బుడమేరు వాగును ఆక్రమించారని, 2019 నుంచి ఆక్రమణలు జరిగాయని చంద్రబాబు ఆరోపించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం గాడిదలు కాసిందా? అంటూ మండిపడ్డారు. బుడమేరు ఆక్రమణలపై సర్వే చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం కుడి ప్రధాన కాల్వ గట్లను కూడా తవ్వేశారని తెలిపారు. వైసీపీ తప్పులకు అమాయకులు వేదనకు గురయ్యారని, ఓ వ్యక్తి అహంభావానికి ప్రజలు ఇబ్బందులు పడాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. అందరికీ నాణ్యమైన ఆహారం అందజేస్తామని, ముంపు ప్రాంతాల్లో ఆహారంతో పాటు తాగునీరు కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. 8 లక్షల వాటర్ బాటిల్స్ అందించామని చెప్పారు. కొన్ని చోట్ల మున్సిపల్ వాటర్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. అధికారులందరూ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వివరించారు. వరద బాధితులందరికీ న్యాయం చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇస్తామని ప్రకటించారు. కేంద్ర మంత్రి అమిత్ షాతో ఫోన్ లో మాట్లాడానని, వరద ప్రాంతాల్లో పర్యటించాలని కోరానని వెల్లడించారు. రేపు ఉదయానికి వరద పూర్తిగా తగ్గిపోతుందని భావిస్తున్నామని వెల్లడించారు. కృష్ణా నదికి మరో 40 వేల క్యూసెక్కుల వరద వస్తే విజయవాడకు మరింత ప్రమాదం అని అన్నారు.

## సబ్ సెంటర్ పిఎస్సి ని అకస్మాత్తుగా సందర్శించిన

### మానుకోట జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి సబ్ సెంటర్ పిఎస్సి డోర్నకల్ ను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పర్యవేక్షించారు. గ్రామంలో ముంపు ప్రాంతాన్ని కొట్టుకపోయినటువంటి ఇళ్లను పరిశీలించి అదే క్రమంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును పరిశీలించి, ఈ మూడు రోజులలో ఎన్ని జ్వరాలు ఎంతమంది సిక్కారు ఎంతమందికి టాబ్లెట్స్ ఇచ్చారు అన్ని వివరాలు పరిశీలించారు అలాగే పరిసరాల పరిశుభ్రతను ఏ విధంగా నిర్వహిస్తున్నారు బ్లీచింగ్ పౌడర్ అన్ని చదివించాలని, అదే విధంగా అన్ని మందులను పరిశీలించి, రిజిస్టర్స్ ను రికార్డ్సు పరిశీలించారు. అలాగే తగు సలహాలు సూచనలు ఇచ్చినారు ఇంకా వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పిఓ, ఎన్సి.వి.డి.సి జిల్లా అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ వద్దే బోయిన శ్రీనివాస్, డాక్టర్ కనకదుర్గ, ఏఎన్ఎమ్స్ స్వరూప, నీలవేణి, ఆశాలు వెంకటరమణ, మరియు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.



## హెచ్ఏం టివి విలేకరి కృష్ణంరాజుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

**పేదలు సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**

**24 మంది లబ్దిదారులకు రూ.57.35లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : జబ్బులభారినపడి వైద్యం చేయించుకున్న పేదలకు ప్రభుత్వం అమలుచేస్తున్న సిఎం సహాయనిధి ఒక భరోసా అని, ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే సిఫారసుతో 24 మంది లబ్దిదారులకు రెండో దఫా మంజూరైన రూ.57.35లక్షల విలువచేసే చెక్కులను సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన కార్యక్రమంలో అయన అందించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేస్తున్న సహాయ నిధి లబ్దిదారులకు ఒకింత నిరాశకు గురిచేస్తోందని, వైద్యం కోసం లక్షలు ఖర్చుచేసినప్పటికీ రూ.60వేలు కటాఫ్ విధించి అంతకంటే తక్కువ చెల్లిస్తుండం సరిదికాదన్నారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన రిలీఫ్ ఫండ్ కుంభకోణం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 70కి పైగా ఆస్పత్రులను బ్లాక్ లిస్టులో ఉంచి ఆ ఆస్పత్రులనుంచి వచ్చిన బిల్లులను తిరస్కరిస్తుండటంతో పేదలు నష్టపోతున్నారని, అందుతున్న దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి ఫండ్ మంజూరు చేయాలనీ, ఈ విషయమై ముఖ్యమంత్రికి లేఖ అందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సిఫారసు లేఖతో వస్తున్న దరఖాస్తులకు బిల్లులో యాభై శాతం మంజూరు చేసేవిదంగా ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు గనిగళ్ల వీరాస్వామి, జక్కుల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని నది వరద ఉధృతిని పరిశీలించిన

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): పాల్వంచ : గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కిన్నెరసాని నదికి భారీగా వరదనీరు చేరడంతో లోతట్టు ప్రాంత ప్రజలను నిరంతరం అప్రమత్తం చేసే విధంగా పోలీస్ అధికారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పలు సూచనలు చేశారు.ఇందులో భాగంగా ఈరోజు ముందుగా రాజాపురం-యానాంబైలు గ్రామాల మధ్య నూతనంగా నిర్మితమవుతున్న బ్రిడ్జి వద్ద కిన్నెరసాని నది వరద ఉధృతిని పరిశీలించి అధికారులకు మరియు స్థానికులకు ఉండాలని తెలిపారు.అనంతరం కిన్నెరసాని డ్యాం వద్ద ప్రస్తుత పరిస్థితిని అక్కడ ఉన్న అధికారులను అడిగి తెలుసుకున్నారు.కిన్నెరసాని రిజర్వాయర్ గేట్లను తెరిచిన సమయంలో పర్యాటకులను ఎవ్వరినీ అనుమతించవద్దని డ్యామ్ అధికారులకు సూచించారు.భారివర్షాల కారణంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు వారికి అందుబాటులో ఉండాలని అక్కడ ఉన్న అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,పాల్వంచ సీఐ వినయ్ కుమార్,పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) గా భాద్యతలు చేపట్టిన కె.శ్రీనివాసరావు



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి కార్పొరేట్ ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ గా భాధ్యతలను నిర్వహిస్తూ జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) పదోన్నతి పొందిన కె. శ్రీనివాసరావు ఈ రోజు తేది: 04.09.2024 ఉ. 10.00 లకు యస్-పిసి విభాగము, కార్పొరేట్ నందు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా ఎస్-పిసి అధికారులు , ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) కె. శ్రీనివాసరావు, మాట్లాడుతూ సింగరేణి ఉన్నత యాజమాన్యానికి సెక్యూరిటీ విభాగముపై అపారమైన నమ్మకమున్నదని, యాజమాన్యం యొక్క పూర్తి సహాయ, సహకారాలు తీసుకుని, యస్-పిసి విభాగము పటిష్ఠతకు కృషి చేస్తానని, అందుకు మీ అందరి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. సెక్యూరిటీ సిబ్బంది అందరూ అధునాతన పరిజ్ఞానాన్ని పుణికి పుచ్చుకుని సింగరేణి ఆస్థులను, స్థలాలను కాపాడాలని కోరారు. అనంతరం యస్-పిసి విభాగము, కార్పోరేట్ ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న సిద్ది వినాయక నవరాత్రుల కోసం కె. శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) చేతుల మీదుగా కర్ర పూజ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఎస్ఓ టు జియం సెక్యూరిటీ జె. వేణుమాధవ్, ఏరియా సెక్యూరిటీ అధికారి యండి. జాకీర్ హుస్సేన్, జూనియర్ ఇన్ స్పెక్టర్, జమేదార్లు, సెక్యూరిటీ గార్డులు, మరియు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో నాలుగు గ్రామ పంచాయతీలకు రహదారుల దిగ్బంధం

# రహదారుల వద్ద పోలీసు ప్రాహారా!!

## బొమ్మనపల్లి సాయమ్మ చెరువు అలుగు పడి ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న లో లెవెల్ బ్రిడ్జి

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలం లో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో అనేక రహదారులపై నీరు నిలవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు, తూర్పు గూడెం నుండి స్టేషన్ బేతంపూడి వెళ్లే మార్గంలో ఉన్న మోరి ప్రమాదకరంగా ప్రవహించింది , బోడు గ్రామంలో చెరువులు అలుగుపడి అనేక పంట పొలాలు భారీగా



దెబ్బతిన్నాయి, అట్లే కుంటల్లా గ్రామం నుండి బేతంపూడి స్టేజి వెళ్లే రోల్లపాడు వాగు వృద్ధుతంగా ప్రవహించడంతో రైతులు మొక్కజొన్న



పత్తి పంట చేనులకు వెళ్ళుటకు ఆటంకంగా మారింది రైతులు వేసిన పంట చేనును కోతులు బెడదతోటి నోటి కాడికి వచ్చిన పంటను రక్షించుకోవడానికి బ్రిడ్జి లేక కోతల పాలు అవుతున్నాయని రైతులు మొరపెట్టుకుంటున్నారు వెళ్లే మార్గం లేక టేకులపల్లి మార్గం గుండా బేతంపూడి గ్రామం నుండి వారి వారి చేనులకు వెళ్లేసరికి 10 కిలోమీటర్లు అవుతుందని ఈ లోపు పంట చేనులను కాపాడుకోలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు కావున గ్రామ ప్రజలు ఈ రోలపాడు వాగు కుంటల మరియు బేతంపూడి స్టేజి మధ్యలో బ్రిడ్జి కల్పించాలని రైతులు ఇటు గ్రామ ప్రజలు కోరుతున్నారు ప్రజలెవరు ఆ రహదారుల పై ప్రయాణం చేయకుండా టేకులపల్లి పోలీస్ పహారా నిర్వహించారు. ఈ క్రమంలో బొమ్మనపల్లి సాయమ్మ చెరువు అలుగుపడి ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు,



శిథిలావస్థలో ఉన్న లో లెవెల్ బ్రిడ్జి, ఎటువంటి ప్రాణ హాని జరగకుండా టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పోగుల సురేష్ , వారి సిబ్బందితో దగ్గరుండి ఆ యొక్క ప్రాంతాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకున్నారు, మండలంలో భారీ వర్షాల వల్ల రైతులు పశువులు పశువుల కాపర్లు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో యువకుల స్వచ్ఛందంగా వచ్చి ప్రజలను అప్రమత్తం చేశారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో సబ్ ఇన్స్పెక్టర్ పోగుల సురేష్ వారి సిబ్బంది తో ప్రహర చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర ధర్మయ్య గౌడ్, నారందాసు నరసింహారావు, మొగలగాని రాజు గౌడ్, యాసారపు నర్సయ్య గౌడ్,మొగలగాని శ్రీనివాస్ గౌడ్, వల్లాల కృష్ణ గౌడ్, నల్లమాస శంకర్ గౌడ్, వీరసరపు మధుసూదన్ గౌడ్,ధరావత్ హరినాయక్,బానోతు కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ముత్యాల విజయ్ పార్థివ దేహానికి పూలమాలవేసి పరమర్శించి, ఆర్థిక సహాయం అందించిన్న

### మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్



మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా మున్సిపాలిటీ కేంద్రంలోని



14వ వార్డు ఇంచార్జ్ ముత్యాల విజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి ఇంటికి వెళ్లి మృతినికి పూలమాల వేసి, కుటుంబ సభ్యులకు రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుటుంబ సభ్యులని పరామర్శించడం జరిగింది. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సారయ్య, కత్తుల యలేందర్, జీహెచ్ మధు, రామరాజు యాకన్న, శేఖర్, సైదులు, బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టౌన్ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వక్త శిక్షణా తరగతులు నిర్వహించబడును

### స్టెప్ ప్రిన్సిపాల్, తెలంగాణ సమన్వయకర్త డా. బి.కృష్ణయ్య.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : డిగ్రీ నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 14, 15 తేదీల్లో ఉచిత వక్త శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు స్టెప్ ప్రిన్సిపాల్, తెలంగాణ సమన్వయకర్త డా.బి.కృష్ణయ్య ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థుల్లో ఆవరించిన ఆత్మన్యూనతా భావాన్ని పోగొట్టి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపి, తద్వారా వారు అనుకున్న లక్ష్యాలకు చేర్చడానికి ఈ వక్తా శిక్షణా తరగతులు ఎంతో ఉపయుక్తం కాగలవని ఆయన తెలిపారు. కాగా ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి లతోపాటు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. తరగతులు గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, నెక్కల్లు గ్రామంలో ఉన్న శ్రీ రంగారావు - సావిత్రమ్మ ధ్యాన కేంద్రంలో జరుగుతాయని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హౌ టు ఓవర్ కమ్ స్టేజి ఫియర్, కంటెంట్ ప్రిపరేషన్, బాడీ లాంగ్వేజ్, వాయిస్ మోడ్యులేషన్, గోల్ సెట్టింగ్, ఫస్ట్ స్పీచ్ ప్రిపరేషన్, నవరసాలు, ఎథిక్స్ ఆఫ్ స్పీకర్ అనే అంశాలను "స్టెప్" (స్టూడెంట్స్ టీచర్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్) నిర్వాహకులు, ప్రముఖ సైకాలజిస్ట్, డాక్టర్. ప్రత్యూష సుబ్బారావు, ప్రముఖ ప్రొఫెసర్ అరవింద్ తదితరులు బోధిస్తారని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 9963188715, 8367073223 నెంబర్లకు ఫోన్ చేసి, పేరు రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## కొత్తగూడెం ఏరియాలోని (ఎన్ సి డబ్ల్యూ ఏ ) ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించిన

### కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం :కొత్తగూడెం ఏరియాలోని( ఎన్ సి డబ్ల్యూ ఏ) ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 46 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకున్న గా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ ను కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. 46 దరఖాస్తులకు గాను 19 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 04 మంది కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు మరియు 23 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, మరియు సీనియర్ పిఓ ఎం.మురళి, జి సంఘమిత్ర, కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ మరియు ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది మరియు క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబాలను ఐదు లక్షల రూపాయల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ బలరాం నాయక్



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గుండాల మండలంలోని కిన్నెరసాని వాగు వరద ఉధ్రుతికి గల్లంతైన టేకులపల్లి



మండలం,లచ్చగూడెం గ్రామానికి చెందిన కోరం వెంకటేశ్వర్లు, దొడ్డా సాయి లు మృతిచెందగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులను నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ పరామర్శించి, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరుపున 5లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మహబూబాద్ పార్లమెంటు ఎంపీ పోరిక బలరాం నాయక్ బాధిత కుటుంబాలకు మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధు, మండల తహసీల్దార్ నాగ భవాని, టేకులపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ తాటిపాముల సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు దేవా నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కోరం సురేందర్, జిల్లా మహిళా నాయకురాలు భూక్యా చంద్రకళ, మండల నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్, ఈది గణేష్, మోకాళ్ళ పోషాలు, రెడ్యానాయక్ ,బోడ మంగీలాల్ నాయక్, అజ్మీరా శివ, మూడ్ సంజయ్, మధు రెడ్డి బొడ్డు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ప్రజా దర్బార్ కు హాజరైన

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజానరసింహా

**ఘనంగా సన్మానించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గుప్తా**



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): మెదక్ జిల్లా ప్రజా దర్బార్ కు హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో వరద పరిస్థితి మరియు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజా పాలన మరియు గ్రామాల అభివృద్ధి పై మరియు సెప్టెంబర్ 17 నుండి ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన ప్రజా కార్యక్రమం విజయవంతం చేయడం కోసం ప్రభుత్వ అధికారులు తగు శ్రద్ధ వహించి ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిందిగా ఈ సందర్భంగా మంత్రివర్యులు కోరినారు. ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి నవీన్ గుప్తా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజ నరసింహ గారిని ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్ ప్రభు లింగం గౌడ్ అరుణ్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రజలను అన్ని విధాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

### ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు జర్పుల సుందర్



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు ప్రజలు తీవ్రంగా నష్టపోయారని వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు జర్పుల సుందర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తూ.గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి మొక్కజొన్న వరి. మిరప, కంది, లాంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అనేక జిల్లాలలో ఇండ్లలో నీళ్లు చేరి ఆస్తి నష్టం జరిగిందని ప్రాణ నష్టం కూడా జరిగిందని పశువులు . వాహనాలు కూడా వరదకు కొట్టుకుపోయి చాలా నష్టం జరిగిందని నష్టపోయిన పంట పొలాలను తక్షణమే వ్యవసాయ అధికారులు అంచనా వేసి ఎకరాకు 30000 ఇవ్వాలని గేదెలకు 75000 మేకలకు 15000 ఎడ్లకు 50,000 ఇవ్వాలని చనిపోయిన వారి కుటుంబా నీకి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని వాహనాలకు అంచనా వేసి పరిహారం తక్షణమే ఇవ్వాలని రాష్ట్రంలో కొట్టుకుపోయిన బీడ్జిలు రహదారులను తక్షణమే మరమ్మతు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భారీ వరదలకు పంట నష్టపోయిన పొలాలను పరిశీలించిన ఏఓ,ఏడి



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని గత మూడు రోజుల క్రితం వచ్చిన భారీ వర్షానికి పంట పొలాలు నీటి మునగడంతో వాటిని పరిశీలించేందుకు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి రాంజీ పంటలను పరిశీలించినట్లు తెలిపారు. బుధవారం ఉప్పలపాడు,బాలాజీ పేట గౌరారం,వెంకట్రాంపురం,పంచాయతీ పరిధిలోని నష్టపోయిన పంటలను పరిశీలించారు.వీరి వెంట మండల ఇంచార్జ్ ఎంపీడీవో దైవదినం పలు గ్రామాలలో వర్షానికి కూలిపోయిన ఇండ్లను పరిశీలించి వారి పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నష్టపోయిన పంట పొలాలు ఇండ్లు వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు.

## వరదలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మానుకోట జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**



బయ్యారం,(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం చెరువు లోతట్టు గ్రామాలైన కాచనపల్లి, కిష్టాపురం, మొట్లగూడెం, మూల పోచారం, రామన్నగూడెం కొత్తగూడెం, లింగగిరి, చుంచు బంధం, కోయగూడెం, సుద్దరేవు, కంబాలపల్లి తదితల గ్రామాల రైతుల పంట పొలాలన్నీ గత ఆరు రోజులుగా నీట మునిగి ఉన్నాయని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య కోరారు. నీట మునిగిన పంట పొలాలను పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ బయ్యారం మండలంలో వేలాది ఎకరాల పంట భూములు నీట మునిగి ధ్వంసం అయ్యాయని, పందిపంపుల వాగు, ఉమ్మలేరు, అలిగేరు, పాకాల ఏరు పరిసర పంటచేలు కోతకు గురై వందల ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని అన్నారు.ముఖ్యమంత్రి ఎకరానికి పదివేలు పంటనష్టం ప్రకటించారని, ఇప్పటికే ఎకరానికి 20వేలకు పైగా పెట్టుబడి పెట్టిన వరి రైతులకు ఇది ఏమాత్రం సరిపోదని, ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో తిరిగి సమగ్ర పంట నష్ట వివరాలను నమోదు చేయాలని,పంట నష్టం జరిగిన వారందరికీ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గత వారం రోజులుగా వర్షాలు వరదలతో ప్రజలు సతమతమవుతున్నా ఇంతవరకు అధికారులు ఎవరు గ్రామాలకు రాలేదని, పంట నష్టం వివరాలను సేకరించలేదని ఆయన అన్నారు.పంట నష్టం అంచనాను పారదర్శకంగా నమోదు చేయాలని నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందకపోతే ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. పంట నష్టాన్ని పరిశీలించిన బృందంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి మాదం శెట్టి నాగేశ్వరరావు, పార్టీ మండల నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, బొమ్మల చిట్టిబాబు లతోపాటు స్థానిక కార్యకర్తలు అలెం వెంకటేశ్వర్లు, చాట్ల రాజు, బొమ్మెల నారాయణ, బచ్చుల ఎర్రయ్య, తాటి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు మీరే నీవు సమాజ నిర్మాణానికి పునాది రాళ్ళు.

**రామవరం మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్. షేక్ అబ్దుల్ బాసిత్.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ టీచర్స్ కు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ దేశాన్ని ఏలే వారిని, ఇంజనీరిలను, డాక్టర్లను, శాస్త్ర వేత్తలను ఒక్కరేమిటి, సమాజాన్ని నడిపే ప్రతి ఒక్కరినీ తయారు చేసేది ఉపాధ్యాయులే, అలాంటి ఉపాధ్యాయులను గౌరవించాలి. వారే లేకపోతే నేటి మీ హౌదా ఎక్కడిది అన్నది ఆలోచించండి. దేశ నిర్మాతలను చిన్న చూపు చూడకండి, వారిని జీతగాళ్ళగా చూడరాదని కోరారు. పిల్లలు మీరు ఎదిగే కొద్దీ సంబరపడే నిస్వార్థ జీవులు మీ ఈ టిచర్లు అలాంటి పిల్లను కేవలం సంవత్సరం లో ఒక్కరోజు కాదు సంవత్సరం అంతా గౌరవం గా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అద్యాపకురాలు పర్వీన్ సుల్తానా, శిరీషా, నీలా ప్రసన్న, నుసరత్, సరస్వతీ, జేఫిషా, విజయలక్ష్మీ, అనితా తదితరులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు శంకర్ గౌడ్



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి యాపర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న పలుస శంకర్ గౌడ్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించినట్లు రాష్ట్ర విద్యా శాఖ పక్షాన సమాచారం అందింది. మూడు దశాబ్దాలకు పైగా విద్యా శాఖకు ఆయన అందించిన సేవలకు గాను ఈ పురస్కారం లభించినట్లు తెలుస్తోంది.నేడు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డ్ అందుకోబోతున్నారు.శంకర్ గౌడ్ పనిచేసిన ప్రతి పాఠశాలలలో అక్షరదీక్ష, విలువల విద్య,బాల సాహిత్య సభలతో పాటు సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడిగా వివిధ అంశాలకు సంబంధించిన దాదాపు ముప్పై వేల పుస్తకాలను సేకరించి పాఠశాల మరియు శాఖా గ్రంథాలయాలకు అందజేశారు.శంకర్ గౌడ్ కు అవార్డ్ రావడం పట్ల ఉపాధ్యాయులు,సంఘాల నాయకులు,సాహితీ వేత్తలు,కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**టేకులపల్లి (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం టేకులపల్లి లో ఉదయం 9:30 ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య చే పంపిన కార్యక్రమం జరుగుతుంది లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు పాల్గొనగలరు.**

# కోరి తెచ్చుకున్న మార్పు ఊర్లను ముంచుతుంది





నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): ఎమ్మెల్యే మాదవరెడ్డి పై ప్రజాగ్రహం రంగాయచెరువు రీడిజైన్ తో చుట్టూ గ్రామాలను ముంచే కుట్ర. నిన్న సమీక్షలో మాదవరెడ్డి వాఖ్యల పట్ల గ్రామాల ప్రజల తీవ్ర ఆగ్రహం. మాదవరెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర చేసిన సంబందిత గ్రామాల ప్రజలు. నమ్మి ఓటేస్తే మా ఊర్లను ముంచుతున్నాడంటూ ఆగ్రహం. మండలంలోని రంగయ్య చెరువు రిజర్వాయర్ రీ డిజైన్ తో మేడపల్లి, లక్ష్మీ తండా, ఆసరవెల్లి, లైన్ తండా, కొండాపురం, మూడు చేక్కల పల్లి, గోవిందాపురం, ఎర్ర చెరువు తండా, మొత్తం ఖాళీ కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వందలఎకరాల భూమి



ముంపునకు గురై రైతులు రోడ్డున పడాల్సి వస్తుందని పైన పేర్కొన్న గ్రామాలు మొత్తం ముంపుకు గురై ఖాళీ చేయాల్సిన దుస్థితి నెలకొంటుందని ఆందోళన వెలుబుచ్చారు నర్సంపేట నియోజకవర్గం లో దాదాపు అన్ని మండలాల కు సంబంధించిన రైతుల వ్యవసాయ భూములు మేడపల్లి , గోవిందాపురం , కొండాపురం పరిధి ఆసరవెల్లి పరిధి లో వందల ఎకరాలు ఉన్నాయి అవి కూడా ముంపునకు గురి అవుతాయని వారు వాపోయారు ఈ సందర్భంలో గతంలో మాధవ రెడ్డి రేవూరి ప్రకాష్ రెడ్డి రంగాయి చెరువు వన్ టీ ఎం సి రిజర్వాయర్ తీసుకొచ్చి పనులు ప్రారంభించిన సందర్భంలో రైతులు పోరాటం చేసి పనులు జరగకుండా ఆపడం జరిగింది ఫలితం గా నర్సంపేట నియోజకవర్గానికి గోదావరి నీళ్లను పైప్లైన్ పంపింగ్ సిస్టం ద్వారా తెచ్చిన మాజీ ఎమ్మెల్యే శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల నుండి ఏ ఊర్లు ఖాళీగాకుండా నీళ్లతో పంటలు పండడం గ్రౌండ్ వాటర్ పెరగడం బీడు పడిన భూములు పచ్చని మాగానిగా రెండు మూడు పంటలు ప్రతి సంవత్సరం పండడం రైతులు ఆనందంగా ఉండడం ఆర్థిక అభివృద్ధి సాధించడం జరుగుతుంది. ఇంతవరకు అంతా మంచిగానే ఉన్నా మార్పు మార్పు అనే నినాదంతో మాయమాటలు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి విషపూరితమైన ఆలోచనతో మళ్లీ రంగాయ చెరువుకు వన్ టిఎంసి రిజర్వాయర్ శాంక్షన్ చేయాలని మంత్రిల సమక్షంలో ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగింది పచ్చగా ఉన్న పల్లెలు గ్రామాలు మళ్లీ అలజడి వచ్చే విధంగా చేస్తున్నారని గ్రామస్తులు అన్నారు ఎందుకంటే వన్ టీఎంసీ రిజర్వాయర్ శాంక్షన్ అయితే పైన పేర్కొన్న గ్రామాలు అన్ని ఖాళీ చేయాలి మరి శ్రీ మాధవ రెడ్డి గారికి తెలియదా అంటే తెలుసు కానీ వారికి ప్రజల ప్రయోజనం కంటే స్వార్థ ప్రయోజనమే ఎక్కువ పచ్చగా ఉన్న గ్రామాలను భూములను ముంచే రిజర్వాయర్ శాంక్షన్ వెంటనే మానుకోవాలని వారు కోరారు ఈ రొజు లక్ష్మి తండ, అసరవెల్లి ,మెడపల్లి గ్రామాల ప్రజలు నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి శవయాత్ర చేసి ప్రభుత్వానికి మరియు స్థానిక ఎంఎల్ఏ కు వ్యతిరేకం గా నినాదాలు చెసి తమ నిరసన ను తెలియజేశారు ప్రజల తిరుగుబాటు మళ్లీ మొదలవుతుంది అన్ని గ్రామాల తరఫున డిమాండ్ చేస్తున్నాము రిజర్వాయర్ రీ డిజైన్ ఆలోచనను విరమించుకొని రైతులకు క్షమాపణ చెప్పాలి రైతులు ఆలోచనకు తగ్గట్టుగా లేకుండా ముందుకు వెళ్లి రిజర్వాయర్ శాంక్షన్ చేయించే ప్రయత్నం చేస్తే మరో ఉద్యమానికి నాంది పలుకుతామని , ఆమహరణ నిరాహార దీక్ష చేస్తాము అని ఆ గ్రామ ప్రజలు డిమాండ్ చేసారు ఎప్పటికైనా రిజర్వాయర్ ఆలోచనలు మానుకునే వరకు పోరాటం చేస్తామని చెప్పారు ఈ నిరసన ర్యాలీ లో ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొనడం జరిగింది. మా ప్రాణాలు పోయినా మా ఊళ్లను ఖాళీ చేయం మా గ్రామాల జోలికి వస్తే ఊరుకోం ఖబర్దార్ కాంగ్రెస్ మీ కాంట్రాక్టర్ పనుల కోసం మా ఊళ్లను ముంచుతారా మా శివాల మీదే రిజర్వాయర్ నిర్మించాలి రిజర్వాయర్ నిర్మాణ ఆలోచనను తక్షణం ఉపసహరించుకోవాలి పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు ములుగు జిల్లా వేటూరు నగరంలో ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో దేవాదుల ప్రాజెక్టుపై ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించి అవసరవెల్లిలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మకు శివయాత్ర నిర్వహించి దహనం చేసిన పలూరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ బాబు తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీ తండా, రాంపూర్, అస్రవెల్లి గ్రామాలకు చెందిన లావుడియా తిరుపతి, గాదం రాజకుమార్ ,గుండెబోయిన సాంబయ్య ,అజ్మీర బాసు ,పనికరా రాజు ,బాధావత్ బాలు, రాజబోయిన ప్రవీణులు సోషల్ మీడియాలో ఎమ్మెల్యే మాధవరెడ్డిని వ్యక్తిగతంగా తీవ్రంగా పరుష పదజాలంతో దూషిస్తూ తప్పుడు ప్రచారం చేశారని బిల్ నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలత్ చరణ్ సింగ్ ఫిర్యాదు చేశాడు ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# యువత మాదకద్రవ్యాల జోలికే వెళ్లొద్దు

## ఎస్ఐ దాసరి మహిపాల్ రెడ్డి!!



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): నవ సమాజ నిర్మాణంలో యువతనే ముందుండాలని, అలాంటి యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లోద్దని శివంపేట ఎస్ఐ దాసరి మహిపాల్ రెడ్డి అన్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రమైన శివ్వంపేటలోని జేకే పంక్షన్ హాలులో బుధవారం మాదకద్రవ్యాల నిర్మూలన,సైబర్ మోసాలపై అప్రమత్తత, వినాయక నవరాత్రుల కోసం శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈసమావేశంలో శివంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా గంజాయి, హుక్కా, డ్రగ్స్ కొనుగోలు చేసిన, అమ్మిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం రాష్ట్ర పోలీస్ కంట్రోల్ రూంలో టీఎస్ నాబ్ వెబ్ సెబ్ ఓపెన్ చేయడం జరిగినదని, ప్రతి జిల్లాకో ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తోందని ఆయన అన్నారు. సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలకు ప్రజలు దూరంగా ఉండాలని బ్యాకింగ్, ఓటీపీ వివరాలు అపరిచిత వ్యక్తులతో పంచుకోకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. వినాయక నవరాత్రులను ఆనందంగా జరుపుకోవాలి.. త్వరలో నిర్వహించబోయే వినాయక నవరాత్రులను భక్తి శ్రద్ధలతో, గౌరవప్రదంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని శివంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వినాయక మంటపాల వద్ద భక్తి పాటలు మాత్రమే పెట్టాలని, సినిమా పాటలు ఇతరత్ర ఏవైనా వినిపిస్తే మాత్రం ఖచ్చితంగా మైక్ లను అక్కడి నుండి తొలగింపజెయిస్తామని ఎస్ఐ మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. మంటపాల నిర్వహణకు అనుమతుల కోసం ఆన్ లైన్ లో అప్లికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. నవరాత్రులు అంటే 9 రోజుల పాటు జరుపుకునే ఒక భక్తి పండగని, 9 రోజులకే గణేష్ నిమజ్జనం చేయాలని, తొమ్మిది రోజుల తర్వాత ఉంటే పోలీస్ సిబ్బంది అక్కడికి వచ్చి వినాయకులను తరలించాల్సి వస్తుందని ఆయన సూచించారు. నిమజ్జనం రోజున తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎట్టి పరిస్థితులలో మాత్రం డీజేకు అనుమతులు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవదాసు, కానిస్టేబుల్ జానీ, రాజు, గోపాల్, ఆనంద్, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరద ముప్పు ప్రాంతాలలో పర్యటించిన

## సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): భారీ వర్షాల ప్రభావంతో ఏ క్యాబిన్ వద్దగల రైల్వే అండర్ పాస్ లో పూర్తిగా ఇసుకమేటా, చెత్తాచెదారం, చెట్లుతో నిండి ప్రమాదకర స్థితిలో ఉన్నందున తక్షణమే రైల్వే మున్సిపల్ అధికారులు సమన్వయంతో గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని బుధవారం పరిశీలించిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో గల ఏ క్యాబిన్ వద్ద భారీ వర్షాల నేపథ్యంలో రైల్వే అండర్ పాస్ పూర్తిగా చెత్తాచెదారం చెట్లతో నిండి ప్రమాద స్థితిలో ఉన్నందున నేడు అక్కడికి వెళ్లి పరిశీలించిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రైల్వే అండర్ పాస్ లోకి ఇసుక మీద చెత్తాచెదారం చెట్లు చేరడం వల్ల రైల్వే లైన్ దెబ్బతినే ప్రమాదం ఉన్నందున స్థానిక మున్సిపాలిటీ మరియు రైల్వే అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ అండర్పాస్ నుండి ఈ ప్రాంతాల నుంచి నిజాం చెరువుకు వర్ష వరద నీరు వెళ్లే ఈ మార్గం అండర్పాస్ చిన్నదిగా ఉన్నందున నీళ్లు రివర్స్ అయ్యి ముందున్న కాలనీల ప్రజల ఇళ్లలోకి వర్షపు నీరు చేరి అవస్థలు పడుతున్నారని, వెంటనే రైల్వే



అధికారులు దీనిని మరమ్మత్తులు చేసి పెద్దగా చేసే విధంగా తగు చర్యలు గైకొనాలని, భారీ వర్షాలు పడుతున్నందున మొన్న కేసముద్రం మండలం తాళ్లపూస పెల్లి రైల్వే లైన్లు ఎలా దెబ్బతిన్నాయో చూసామని అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే ఈ అండర్ పాస్ కు తగిన చర్యలు స్థానిక మున్సిపాలిటీ మరియు రైల్వే అధికారులు సమన్వయంతో పనిచేసే వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా భారీ వర్షాలను ప్రభావంతో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కాలనీలు తండాలలో ధ్వంసమైన అంతర్గత రోడ్లు డ్రైనేజీ కాలువల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలి తక్షణ చర్యలు చేపట్టాలి అని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డు ధర్మన్న కాలనీలో సందర్శించిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డు ధర్మన్న కాలనీలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి దెబ్బతిన్న రోడ్లను డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా బి.అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల ప్రభావంతో మహబూబాబాద్ లోని అన్ని వార్డుల్లో రోడ్లు సిసి డ్రైనేజీ కాలువలు ధ్వంసం అయ్యాయని, రోడ్లన్నీ జలమయంగా మారిపోయాయని, కాలువలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు భారీ వర్షాల నేపథ్యంలో మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులలో దెబ్బతిన్న అంతర్గత రోడ్లు సిసి డ్రైనేజీల పునరుద్ధరణకు నిధులు కేటాయించి తక్షణమే చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానుకోటకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాల నేపథ్యంలో నష్ట నివారణకై రివ్యూ మీటింగ్ జరిపి నష్ట నివారణకు అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రాంతాలకు వెళ్లి పరిశీలించాలని, వెంటనే సంబంధిత అధికారులు నష్టం ఎంత జరిగిందో తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపి నిధులు కేటాయించి వెంటనే ధ్వంసమైన రోడ్లను పునరుద్ధరణ చేసి కొత్త రోడ్లు కొత్త సీసీ డ్రైనేజీలు నిర్మించాలన్నారు. ధర్మన్న కాలనీలో ఎక్కువగా రోడ్లు ధ్వంసం అయ్యాయని జలమయంగా మారాయి. ధర్మన్న కాలనీకి వెంటనే అధికారులు సందర్శించి అంతర్గత రోడ్లు డ్రైనేజీలకు నిధులు కేటాయించాలని కోరారు. వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన పెరుగు కుమార్, మంద శంకర్, మాలోతు రవీందర్, తండా శ్రీనాథ్, మంచినీళ్ల రాకేష్, బయ్య శ్రీను, బొమ్మెర మధు, భాష, పృథ్వీ, రమా, హర్షం పద్మ, గంగా, సమ్మక్క శ్రీలత, ఉన్నారు.



# ఘణపురపు సేవ ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన

### ట్రస్ట్ చైర్మన్ ఘణపురపు సుభాషిణి అంజయ్య



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): ఘణపురపు సేవ ట్రస్టు ప్రారంభోత్సవం మొదటి రోజున 26,17, వార్డ్ వరద బాధితలకు నిత్యావసర వస్తువుల సరఫరా చేసినా ఘణపురపు సుభాషిణి అంజయ్య గత 5 రోజుల నుంచి, కుండపోత వర్షంతో మహబూబాబాద్ ప్రాంతం అంతా అతలకూతులమైయినా కొన్ని వర్డులా



ప్రజల దినాపరిస్థితి చూసి చలించిపోయినా ఘణపురం సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఘణపురపు అంజయ్య. ట్రస్టు ప్రారంభించిన మొదటి రోజే స్థానిక మహబూబాబాద్, పట్టణ ప్రాంతంలో మంద కొమరమ్మ కాలనీలో,రామన్నపేట కాలనీలో సుమారు 200 కుటుంబాలకు వస్తువులు సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘణపురపు సేవా ట్రస్ట్ చైర్మన్ సుభాషిని అంజయ్య, ట్రస్టు డైరెక్టర్ మంధాటి శ్రీను, రామన్నపేట కాలనీ వాసులు చిరంజీవి, ప్రసాద్ నాయక్, బీమా నాయక్, బాలాజీ, యాకూబ్, మందకోమరమ్మ కాలనీ వాసులు, ఎమ్ఆర్పిఎస్ జాతీయ కార్యదర్శి, గుగ్గిల్ల పిరయ్య, పాషా, బట్టు దేవ్ సింగ్, దరా హిందూ, పింద్రాల రాందాసు, ఆవుల సతీష్, అరేంద్ర వెంకటేశ్వర్లు, గుండగాని వేణు, ఇనుగుర్తి సుధాకర్ గాంధీ, వీరన్న, తదితరులు పాల్గొన్నారు. ఘణపురపు సేవ ట్రస్ట్ ప్రారంభోత్సవం మొదటి రోజు, 2 క్వింటాల బియ్యం సహాయం చేసిన మందటి శ్రీను కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ట్రస్టు సభ్యులు.

# ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు నూతన భవనం నిర్మించాలి

### తీవ్ర వర్షంతో తరగతి గదులలోకి చేరిన నీరు

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని ఐటీఐ కళాశాల సందర్శన

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఐటీఐ కళాశాల ముందు ధర్నా

### ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు




మానుకోట జిల్లా ప్రతినిది(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఐటిఐ కాలేజిని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కాలేజి శిధిలావస్థలో ఉండడం ఈ జిల్లాకే మాయని మచ్చ అని అన్నారు. కనీసం ప్రభుత్వం ఐటిఐ కాలేజి గురించి పట్టించుకునే నాదుడే కరువు అయ్యారని, తరగతి గదులలోకి నీరు చేరి,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులు చదువుకునే దాంట్లో బర్లను కట్టేస్తున్నారని అన్నారు. విద్యార్థులు నేర్చుకోవాడానికి పరకారాలు కూడా సరిగ్గా లేవు అని, జిల్లా కలెక్టర్ ప్రభుత్వ




కళాశాలను సందర్శించి, దాంట్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ గందసిరి జ్యోతి బసు, నాయకులు రాజేష్, మహేష్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 337 వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన " క్రీ.శే బత్తుల ప్రవీణ్ కుమార్ గారి సంవత్సరికం " సందర్భంగా వారి కుటుంబ సభ్యులు రాహుల్ , శ్రీదేవి , వైష్ణవి , లలిత సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 337 వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాహుల్ , శ్రీదేవి , వైష్ణవి , లలిత , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , యాద రవికుమార్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ గార్లు పాల్గన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించి వెంటనే విద్యార్థులకు న్యాయం చేయాలి

### ఎబివిపి నర్సంపేట పట్టణ కార్యదర్శి రాకం రాకేష్




నర్సంపేట (గౌతమ్ న్యూస్): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట ఆధ్వర్యంలో పట్టణంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి నర్సంపేట పట్టణ కార్యదర్శి రాకం రాకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసింది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని నిర్వీణ్యం చేస్తున్నారని అన్నారు, అలాగే రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి ఎవరో రేవంత్ రెడ్డి చెప్పాలని, ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు రాష్ట్రంలో మద్యం శాఖకు మంత్రి ఉన్నాడు కానీ విద్యా శాఖకు మంత్రి లేడు అని మండి పడ్డారు, ఎన్నికల ముందు విద్యార్థులకు, రాష్ట్ర ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి విద్యార్థులు ఓట్లు దండుకొని రేవంత్ రెడ్డి గద్దెను ఎక్కారని అన్నారు, రాష్ట్రంలో 7000 కోట్ల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయని అన్నారు, విద్యార్థుల అకౌంట్లో ఒక్క రూపాయి వేసిన పాపన పోలేదు అని అన్నారు ఎప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని వెంటనే విద్యా శాక మంత్రిని నియమించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఉదయ్, అరుణ్,వెంకటేష్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యోగి, ఆద్య లకు పలువురు ఘన నివాళులు



హన్మకొండ (గౌతమ్ న్యూస్): సీనియర్ జర్నలిస్ట్ యోగి, ఆద్యల సంతాపసభ హన్మకొండ లోని ఏకాశిల పార్క్ లో బుధవారం జరిగింది. మొదట మాజీ ఎంపి అజ్మీరా సీతారాం నాయక్, కార్పొరేటర్ కోమల కిషన్ లు కీశే. యోగి, ఆద్య ల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో సీతారాం నాయక్ జర్నలిజం విలువలకు నిలువెత్తు నిదర్శనంగా యోగి నిలిచాడన్నారు.యోగి మరణం జర్నలిస్ట్ సంఘానికి తీరని లోటని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు గాడిపెల్లి మధు గౌడ్, బిఆర్. లెనిన్, శ్రీదర్ రెడ్డి, బొల్లు సదయ్య, అమర్, బోడిగే శ్రీనివాస్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, గడ్డమీది అశ్విన్ గౌడ్, గొర్రె సంజీవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత నీరు వినియోగించాలి!



వర్షాకాలంలో వరద నీరు వచ్చి చేరడం వలన చెరువులు, కుంటలు, ఇతర తాగునీటి వ్యవస్థలు కలుషితమవుతాయి. ఈ కలుషితమైన నీటిని తాగడం వలన టైఫాయిడ్, డయేరియా, కామెర్లు, పోలియో, కలరా వంటి వ్యాధులు నీటి ద్వారా వచ్చే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం అరక్షిత నీటి కారణంగా ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఒక మిలియన్ ప్రజలు మరణిస్తున్నారని అంచనా. అరక్షిత నీరు ప్రపంచంలోని అతిపెద్ద ఆరోగ్య, పర్యావరణ సమస్యలలో ఒకటి. సురక్షితమైన నీటిని పొందడం అనేది మానవ ప్రాథమిక అవసరాలలో ఒకటి.

### సురక్షిత నీటి తయారీ విధానం..

భారీ వర్షాల కారణంగా రోడ్డుపై ఎక్కువ సేపు నీరు నిలుస్తుండటతో భూగర్భంలో ఉండే మంచినీటి పైపుల లీకేజీల ద్వారా వరద నీరు తాగునీరుతో కలిసి వస్తుంది. అలాగే భూగర్భ నీటి నిల్వ ట్యాంకులు కలుషితమవుతాయి కావున వరదల సమయాల్లో నీటిని తాగాలనుకుంటే ఆ నీటిని మరిగించి చల్లారాక తాగాలి. ఇలా మరిగించడం వలన నీటిలో బ్యాక్టీరియా, వైరస్‌లు, ప్రోటోజోవా మొదలైన చాలా సూక్ష్మజీవులను నాశనం చేస్తుంది. ఇది సురక్షితమైన నీటిని తయారు చేసుకోవటానికి ఉపయోగిస్తున్న సరళమైన పద్ధతి. ఇక ఎక్కువ పరిణామంలో నీటిని సరఫరా చేయాలనుకుంటే బ్లీచింగ్ పౌడర్ వినియోగించడం మంచిది. అయితే ఈ పౌడర్‌ను డైరెక్ట్‌గా నీటి వనరుకు కలపరాదు. నీటిలో కలిపే ముందు మొదట బ్లీచింగ్ పౌడర్‌ను ఒక ప్లాస్టిక్ బకెట్లో తీసుకొని దానికి సగం నుండి మూడు వంతుల వరకు నీళ్లను కలిపి ఆ నీళ్లను బాగా కలియపెట్టి కొంత సమయం పక్కన పెడితే, క్రిమి సంహారిణి బ్లీచింగ్ పౌడర్ నుండి నీళ్లలోకి బదిలీ అవుతుంది. అవసరం లేని సున్నం వంటి తెల్లని పదార్థం నీళ్ల కింది భాగంలో అవక్షేపం వలె ఏర్పడుతుంది. బ్లీచింగ్ పౌడర్ కలిపిన ఆ నీటిని నీటి వనరులో కలపాలి. ఇక సురక్షిత నీటి కోసం రివర్స్ ఆస్మాసిస్ పద్ధతి కూడా మంచిదే కానీ ఇది మనిషి ఆరోగ్యానికి అవసరమైన మినరల్స్‌ను నీటి నుండి తొలగిస్తుంది. కావున దీర్ఘకాలం పాటు ఆర్.ఓ.వాటర్‌ను వాడడం శ్రేయస్కరం కాదు. నీరు శుభ్రంగా కనిపిస్తున్నప్పటికీ దానిలోని సూక్ష్మజీవులు మన కంటికి కనిపించవు. కనుక నాణ్యత తెలియని నీటిని తాగకూడదు. అత్యవసర పరిస్థితులలో ప్రఖ్యాత కంపెనీల నుండి ప్యాక్ చేయబడిన వాటర్‌ను తాగటం మంచిది. సురక్షితమైన నీటిని తాగటం సబ్బుతో చేతులు కడుక్కోవడం వంటి మంచి పరిశుభ్రతా నియమాలు పాటించడం వల్ల ప్రతి ఒక్కరూ వర్షాకాలాన్ని ఆరోగ్యంగా, సంతోషంగా ఆస్వాదించడానికి సహాయ పడుతుంది.

# ఈ 'బెయిల్ ర్యాలీ'లు ఎందుకు...



శాసన మండలి సభ్యురాలుగా ఉన్న కవిత ఇటీవల ఢిల్లీ మద్యం కేసులో ఎన్ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ), సీబీఐ చేత విచారణను ఎదుర్కొంటున్నారు. సాక్ష్యులను ప్రభావితం చేస్తుందన్న కారణంతో 15 మార్చి 2024ను ఆమెను అరెస్టు చేసి తీహార్ జైలుకు తరలించారు అధికారులు. దీంతో ఆమె ఐదున్నర నెలలపాటు ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టులలో బెయిల్ మంజూరు కొరకు ప్రయత్నాలు జరుపగా, చివరకు ఈ నెల 28న సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే జైలు నుంచి విడుదల అయిన కవిత 29న హైదరాబాద్ చేరుకుంది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి బంజారాహిల్స్‌లోని ఆమె నివాసం వద్దకు చేరుకునే క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చడం, బంజారా నృత్యాలు, పూలవర్షంతో స్వాగతం పలికారు. పలువురు శాసనసభ్యులు, నగర కార్పొరేటర్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. రోడ్డు పొడుగుతా భారీ కటౌట్ల ఏర్పాట్లతో స్వాగతం పలికారు. నివాసం వద్ద భారీగా నినాదాలు మిన్నంటాయి. వందల కార్లు రోడ్లుపై పరుగులు పెట్టాయి. దీంతో ప్రజా జీవన స్రవంతికి ఇబ్బందులు కలిగాయి. ట్రాఫిక్ స్తంభించింది. ఇక్కడే సామాన్య మానవుడికి రకరకాల ప్రశ్నలు తలెత్తాయి.

### 'బెయిల్' యాత్రల మతలబు

బెయిల్‌పై బయటకు వచ్చిన టీఆర్ఎస్ నేత కవిత ఎందుకు ర్యాలీ తీసినట్లు? ఆమె నిర్దోషిగా ఇంకా తేలలేదు కదా..? కేవలం 'బెయిలు'పైనే విడుదలయ్యారు కదా... విచారణ కొనసాగుతూనే ఉంది కదా? ఇలాంటి ప్రశ్నలన్నీ సాధారణ పౌరుడి బుర్రను తొలుస్తూ ఉంటాయి. గజమాలలు వేస్తున్నప్పుడు, తెగిన పూల రెక్కల వర్షం కురిపిస్తున్నప్పుడు, కరుణశ్రీ 'పుష్ప విలాపం' గుర్తుకు వస్తుంది. తొడగొట్టడం, పిడికిలి బిగించడం, మీసాలు మెలివేయడం వంటి విన్యాసాలతో నినాదలివ్వడం సమాజానికి ఎలాంటి దిశా నిర్దేశం చేస్తున్నట్లుగా భావించాలి. వందల వాహనాలు తోవ పొంట సాగుతుంటే పెట్రోల్, డీజిల్ వృధా అవడం బాధిస్తుంది. ధరలు ఆకాశాన్ని అంటుతున్న తీరు తెలిసి వస్తుంది. వేలాదిమంది 'శ్రమశక్తి, సమయం' వృధా అవుతున్న తీరు కలిచివేస్తుంది. ర్యాలీ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. విధి నిర్వహణలో అలసి, త్వరగా ఇంటికి చేరుకోవాలనే వారికి, అత్యవసర పనులపై వెళ్లే వారికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. అత్యవసర వైద్య సేవలకు బయలుదేరే అంబులెన్సులకు తీవ్ర విఘాతం కలుగుతుంది.'బెయిల్' ఎవరికోసం అనే ప్రశ్న కూడా ఇక్కడ తలెత్తుతుంది.

### బెయిల్.. పక్షపాతానికి మారుపేరు

కేసులలో ఇరుక్కున్న వారికి అంత తొందరగా జైలు విముక్తి ఎవరికి సంతోషాన్ని కలిగిస్తుందన్నప్పుడు, రకరకాల సమాధానాలు మనస్సును తొలుస్తాయి. ఈ బెయిల్ తమ కుటుంబ సభ్యులకు అవసరం. పార్టీకి అవసరం. పార్టీ అధినేతకు అవసరం. బెయిల్ మంజూరు వల్ల కేసు దర్యాప్తుకు ఏ మేరకు ఆటంకం కలుగుతుందన్నది దర్యాప్తు సంస్థలు చూసుకుంటాయి. అయితే ఈ బెయిల్ కథా కమామీషును పరిశీలిస్తే రకరకాల అనుమానాలకు తావిస్తాయి. రాజకీయ నేతలు, పలుకుబడి వ్యక్తులకు, ప్రజా జీవనంలో ఉండి పోరాడుతున్న మేధావులకు తేడా స్పష్టంగా కనిపించడం బాధేస్తుంది. మనకు తెలిసిన విషయమే... అండా జైలులో ఉన్న ప్రొ.సాయిబాబా, 90 శాతం వికలాంగుడైన బెయిల్ కొరకు ఎన్నేళ్లు వేచి చూడాల్సి వచ్చిందో... అలాగే ప్రజా కవి, రచయిత వరవరరావు, అరుంధతీరాయ్ తదితరుల బెయిల్ కోసం కేసు ఎన్ని మలుపులు తిరిగిందో, ఎన్నేళ్లు తీసుకుందో మనకి తెలిసిన విషయం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది, చట్టం ఎవరికీ చుట్టం కాదు... ఇలాంటి పడికట్టు పదాలు వల్లె వేస్తున్నంత సులభంగా 'బెయిల్ మంజూరు'లోని మతలబు అర్థం కాదు. చట్టాలు, సెక్షన్ల చుట్టూ పరిభ్రమించే బెయిల్ మంజూరు ఎలా ఉన్నప్పటికీ, ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఉండే రీతిలో విడుదల అయిన వ్యక్తి వ్యవహరించాలన్న నిబంధన కూడా 'వ్యక్తిగత పూచికత్తు'లో చేర్చితే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుంది.

# వేతన జీవులకు ఆరోగ్య భద్రత కల్పించరా



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌కు అక్రమాల జబ్బు సోకి మరుగున పడింది. గత మూడేళ్లుగా ఈహెచ్ఎస్ పథకం కింద వైద్య సేవల కోసం వెళ్లే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు కొన్ని ఆస్పత్రులు వైద్యం అందించడానికి నిరాకరిస్తున్నాయి. ఈహెచ్ఎస్ పథకానికి సంబంధించి ఆసుప్రతులకు వందల కోట్ల వరకు బకాయిలు ఉండడంతో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఈ పథకం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీంతో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ప్రీమియంతో కూడిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇందుకుగాను ప్రతినెల మూల వేతనంలో 1-2 శాతం ప్రీమియం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు.

### సాంత్వన ఇవ్వని పథకం

ఉమ్మడి రాష్ట్రంలో 1972 నుంచి అమలవుతున్న సమీకృత వైద్య సహాయ నిబంధనలకు అనుగుణంగా మెడికల్ రీయింబర్స్మెంట్ పథకాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులు, పెన్షనర్లు డబ్బులు చెల్లించి వైద్యం పొంది చికిత్స అనంతరం బిల్లులు సమర్పిస్తే నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుంది. మొదట ఉద్యోగులకు, పెన్షనర్లకు అమలు చేసిన ఈ పథకాన్ని 2005 మార్చి నుంచి ఉత్తర్వు నెంబర్ 74 ద్వారా ఉపాధ్యాయులకు వర్తింపజేసింది. కానీ పథకం ఉద్యోగులకు స్వాంతన చేకూర్చలేకపోయింది. ఆస్పత్రుల నుంచి బిల్లులు పొందడం తర్వాత వాటిని సమర్పించడం, బిల్లులు మంజూరు కోసం కార్యాలయాల చుట్టూ తిరగడం నెలల తరబడి ఎదురు చూడడం ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో బిల్లుల మంజూరు కోసం తోటి ఉద్యోగులు అధికారులకు లంచాలు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. ఉద్యోగులు వైద్య చికిత్సల కోసం వచ్చిన మొత్తం డబ్బులు కాకుండా అందులో సగం వరకే ప్రభుత్వం మంజూరు చేస్తుంది. గుండె జబ్బులు నరాలు, మెదడు సంబంధిత శాస్త్ర చికిత్సలు, డెంటల్ చికిత్సలకు ఎంత ఖర్చయినా ఉత్తర్వు నెంబర్ 397 ప్రకారం రెండు లక్షల రూపాయల వరకే పరిమితి ఉండడంతో ఉచిత వైద్య సేవలు అందని ద్రాక్షగా మారాయి. ఈ వైద్య సేవల పథకం కేవలం కొన్ని ఆసుపత్రులకే పరిమితం కావడంతో ఉచిత వైద్య సేవల పథకాన్ని తేవాలని ఉపాధ్యాయ నేతలు గత తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.



2014 నవంబర్ 1 నుంచి తెలంగాణ ప్రభుత్వం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు పరుస్తోంది. కానీ ప్రయోజనాలు అంతంత మాత్రమే.

### బకాయిలు ఉండటంతో..

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు గత తొమ్మిదేళ్లుగా గత ప్రభుత్వం అమలు పరిచిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం సరైన ఆరోగ్య భరోసా ఇవ్వలేకపోతున్నది. ఈ పథకం కింద ప్రవేశపెట్టిన హెల్త్ కార్డుల ద్వారా నగదు రహిత చికిత్సలు పొందే వీలు ఉన్నా కూడా ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాకం వల్ల ఉద్యోగులు సరైన వైద్యం పొందలేకపోతున్నారు. కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులు తమకు లాభం కలిగించే ట్రీట్మెంట్ మాత్రమే దీని కింద అందిస్తున్నాయి. ఏ ఆస్పత్రిలో ఏ ఏ చికిత్సలు చేస్తున్నారు అనే అంశంపై అవగాహన లేక ఉద్యోగులు ఉపాధ్యాయులు, పింఛనుదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమికంగా ఓపీ స్థాయిలో చూపించుకునేందుకు ఆయా జిల్లాలలో 14 వెల్‌నెస్ సెంటర్‌లను ఏర్పాటు చేసినా సరైన వైద్య పరికరాలు యంత్రాలు లేక, మందులు అందక ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో ఈ పథకం కింద కార్పొరేట్ ఆసుపత్రులకు రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల బకాయిలు పడి, వాటిని చెల్లించకపోవడంతో కార్పొరేట్ ఆస్పత్రులు హెల్త్ కార్డులను అనుమతించడం లేదు. రాష్ట్రంలో ఈహెచ్ఎస్ పథకం సరిగా అమలు కాకపోవడంతో దానికి సమాంతరంగా మెడికల్ రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు పరుస్తున్నారు. ప్రతి ఆరు నెలలకోసారి ఈ పథకాన్ని పొడిగిస్తూ ఈ రెండు ఆరోగ్య పథకాల ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు నామ మాత్రం వైద్య సేవలను అందిస్తున్నారు.

### ఉపాధ్యాయులు కోరినట్టుగా..

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 3.19 లక్షల ఉద్యోగులు, 1.09 లక్షలు ఉపాధ్యాయులు, 2.50 లక్షల మంది పెన్షనర్లు, వీరిపై ఆధారపడిన 15 లక్షల మంది కుటుంబ సభ్యులు ఉన్నారు. వీరందరికీ ఆరోగ్య కార్డుల ద్వారా కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించడానికి ప్రభుత్వానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి. మూల వేతనంలో 1-2 శాతం సొమ్మును చందాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఉద్యోగ సంఘాలు గతంలోనే సంసిద్ధత ప్రకటించాయి. కాబట్టి ఉద్యోగ ఉపాధ్యాయులతో ఫ్రెండ్లీగా వ్యవహరిస్తున్న నూతన ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు కోరినట్టు ఉద్యోగుల జీతాల నుండి కొంత శాతం ప్రీమియం రూపంలో వసూలు చేసి వచ్చిన మొత్తం సొమ్ముకు అంతే మొత్తం సొమ్మును ప్రభుత్వం ఇస్తూ ఒక ట్రస్టు ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలు అందిస్తే బాగుంటుంది. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు పరిస్తే ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగులూ, ఉపాధ్యాయులూ రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారు.

## రూ. 2,200 కోట్ల షేర్ మార్కెట్ భారీ కుంభకోణం..



**న్యూఢిల్లీ,:** దేశంలో సైబర్ క్రైమ్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రూ. 2,200 కోట్ల భారీ కుంభకోణాన్ని అస్సాం పోలీసులు బట్టబయలు చేశారు. నివేదిక ప్రకారం, ఈ పెద్ద స్కామ్ చేయడానికి సైబర్ మోసగాళ్ళు ఆన్‌లైన్‌లో షేర్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా డబ్బు సంపాదించవచ్చని ప్రజలను మోసగించారు. ఈ కేసును విచారిస్తున్న అస్సాం పోలీసులు ఇప్పటివరకు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. అరెస్టయిన నిందితులను దిబ్రూఘర్‌కు చెందిన ఆన్‌లైన్ వ్యాపారవేత్త విశాల్ ఫుకాన్, గౌహతికి చెందిన స్వప్నిల్ దాస్ లుగా గుర్తించారు. వారి ఆకర్షణీయమైన జీవనశైలి ద్వారా, ఆన్‌లైన్ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా 60 రోజుల్లో 30 శాతం లాభం పొందుతారనే మాయమాటలతో ఫుకాన్ ప్రజలను ట్రాప్ చేసేవాడు. ఈ మోసం చేయడానికి, అతను తన సొంతంగా అనేక నకిలీ కంపెనీలను సృష్టించాడు. అలాగే అస్సాంలోని చిత్ర పరిశ్రమలో డబ్బును పెట్టుబడి పెట్టాడు . ఈ స్కామ్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉందని, భవిష్యత్తులో మరికొంత మంది నిందితులను అరెస్టు చేసే అవకాశం ఉందన్నారు పోలీసులు. ఫుకాన్ నెట్‌వర్క్‌తో కనెక్ట్ అయిన అస్సాం చిత్ర పరిశ్రమ కొరియోగ్రాఫర్ సమీ బోర్ కోసం వెతుకుతున్నారు పోలీసులు. దిబ్రూఘర్‌లో, పోలీసులు ఫుకాన్ ఇంటిపై దాడి చేసి ఈ కుంభకోణానికి సంబంధించిన అనేక ముఖ్యమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కామ్ బహిర్గతం అయిన తర్వాత, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడం, మరేదైనా స్కీమ్‌ల గురించి జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు. మోసగాళ్ళు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు, మోసగాళ్లకు దూరంగా ఉండాలని ప్రజలను ఆయన కోరారు.

## బుడమేరు ఉగ్రరూపం.. రికార్డు స్థాయిలో నీటి ప్రవాహం..



**అమరావతి,:** కృష్ణాజిల్లా నందివాడ మండలంలో బుడమేరు ఉగ్రరూపం దాల్చింది. రికార్డు స్థాయిలో నీటి ప్రవాహం కొనసాగుతుంది. గత 30ఏళ్లలో బుడమేరు ఎన్నడు ఇంతటి ఉధృతంగా ప్రవహించలేదంటున్నారు అక్కడి ముంపు ప్రాంతాల ప్రజలు. పుట్టగుంటలో నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా చొచ్చుకు వచ్చాయి వరద నీరు. దాంతో అనేక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అలాగే అరిపిరాలలో అత్యంత ప్రమాద స్థితిలో బుడమేరు ప్రవాహం కొనసాగుతుంది. అక్కడ కట్టకు అడుగు దూరంలో నీరు ప్రవహిస్తోంది. అంతకంతకూ పెరుగుతున్న వరద నీటితో భయాందోళనలో బుడమేరు పరివాహక గ్రామాల ప్రజలు ఉన్నారు. బోట్ల ద్వారా పంపు ప్రాంతాల ప్రజలను ఒడ్డుకు చేర్చడానికి ప్రయత్నిస్తున్నారు అధికారులు. 3వేల మందిని పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించారు. వేలాది ఎకరాల వరి పంట నీట మునిగింది. పలు చోట్ల చేపల చెరువులకు గండ్లు పడ్డాయి. పుట్టగుంట వద్ద బుడమేరు వరద ఉధృతిని పరిశీలించారు కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధరరావు. ఇక గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలతో.. బోట్ల ద్వారా ముంపు బాధిత ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్నారు టీడీపీ నేతలు. బుడమేరు నీటి ఉధృతిపై అధికారులతో సమీక్షించారు కలెక్టర్ బాలాజీ. ప్రజలు పునరావాస కేంద్రాలకు రావాలని, ప్రభుత్వంతో ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ బాలాజీ కోరారు.

## తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చాము..



**హైదరాబాద్, :** ఎక్కడైనా తడిచిన ధాన్యం ఉంటే కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కట్టుకాచారంలో ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా తెలంగాణా లోని పలు జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయని అన్నారు. భారీ వరదల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. అర్ధరాత్రి వచ్చిన వరదలతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని తెలిపారు. గడిచిన 100 సంవత్సరాల్లో ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున వరదలు ఎప్పుడూ రాలేదన్నారు. వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాకు వచ్చి వరదల వల్ల ఏర్పడిన పరిస్థితి చూసారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. వరదలను జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 5438 కోట్ల రూపాయల నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే 2 వేల కోట్లు ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రి లేఖ రాశారని తెలిపారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్ కి ఏవిధంగా సాయం చేస్తుందో తెలంగాణాకి కూడా అలాగే చేయాలని తెలిపారు. వరదలతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎక్కడైనా తడిచిన ధాన్యం ఉంటే కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చాము.

## ప్రకృతి విపత్తును అపగలిగే శక్తి ఎవరికీ లేదు..



హైదరాబాద్, : ప్రకృతి విపత్తును అపగలిగే శక్తి ఎవరికీ లేదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భారీ వర్షాలు ,విపత్కర పరిస్థితుల్లో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రకృతి విలయ తాండవం చేస్తున్నప్పుడు మనమందరం జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా ఎక్కువగా విపరీతమైన వర్షాలు పడుతున్నప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోండన్నారు. ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్యాబినెట్ మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీ మొత్తం పునరావాస కార్యక్రమాల్లో నిమగ్నమై ఉందన్నారు. రాజకీయం చేసే వారు రాజకీయం చేస్తుంటారు.. ప్రజలకు అండగా ఉండే బాధ్యత గల ప్రభుత్వంగా మేము అన్ని రకాల కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రకృతి విపత్తును అపగలిగే శక్తి ఎవరికీ లేదన్నారు. దాని నుండి ఏవిధంగా నివారించుకోవాలి..ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ప్రభుత్వం నుండి చెప్తున్నామన్నారు. నష్టాన్ని ఏ విధంగా పూడ్చుకోవాలని ప్రయత్నం చూస్తున్నాం..కేంద్రం నుండి సహకారం కోరుతున్నామన్నారు. మనం కూడా మన బాధ్యతగా కార్యక్రమాలు నిర్వహించుకునే ప్రయత్నం చేద్దామన్నారు. ఎక్కడైనా విపత్తు వస్తె రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరికి ఆదేశాలు ఇచ్చామన్నారు. అధికారులంతా స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి సహాయ కార్యక్రమాల్లో ఉండాలని మా పార్టీ నాయకత్వాన్ని కోరిన్నామని, మేము కూడా నియోజకవర్గాల్లో ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేయడమే కాదు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉంటూ సహకారాలు అందించాలన్నారు. ప్రజాపాలనలో ఈ ప్రభుత్వం మీ అందరికీ అండగా ఉంటుందని మాటఇస్తున్న అని తెలిపారు.

# సమాజమే బాధ్యతను విస్మరిస్తే..!?



మన దేశంలోని రాజకీయ పార్టీల నాయకులు వారు పురుషులైనా, మహిళలైనా తమ అధికార, రాజకీయ అవసరాలకు ఉపయోగపడుతుందనుకున్నప్పుడు మాత్రమే మహిళలపై జరుగుతున్న లైంగిక నేరాలకు వ్యతిరేకంగా మాట్లాడుతారు. పార్టీల వారీగా విడిపోయి ద్వంద్వ విధానాలతో అసలు విషయాన్ని పక్కదారి పట్టిస్తారు. కోల్‌కతాలో ట్రైనీ పీజీ వైద్యురాలిని వైద్యశాలలో నాలుగు గోడల మధ్య ఆటవికంగా హత్యాచారం చేసి చంపారు. ఇలాంటి ఘోరనేరాలపై కఠినంగా శిక్షలు విధించి కట్టడి చేయకపోతే ఇవి ఇంతటితోనే ఆగవు. అబ్బాయిలు ఇంటా, బయట నడుచుకొనే తీరు, మహిళలతో ఎలా ప్రవర్తించాలో కుటుంబంలో చెప్పలేకపోతున్నారు. పట్టించుకోని సమాజం. కట్టుతప్పిన విశృంఖల దశకు చేరిన మనుషుల ప్రవర్తనే కారణం. టెక్నాలజీ బాధితులకు, పేదలకు బాసటగా నిలిచిన నాడే ఆ టెక్నాలజీకి సార్థకత. ఇలా రెండు వైపులా పదునున్న కత్తి పట్టుకొని సమాజంలోని నైతిక విలువలను తుంచేస్తున్న తీరు ఎన్నటికీ మారుతుందో?

### హత్యాచారాలను అడ్డుకోలేమా?

మరోవైపు తనను కాపాడవలసిన తోటి వైద్యులే ట్రెయినీ డాక్టర్ చావును అసహజ మరణం అంటూ, ఆత్మహత్య కాదంటూ వాదిస్తున్నా ఆమె పంచనామాను మార్చి రాసిన తీరు దుర్మార్గం. సుమోటోగా కోర్టు జోక్యంతో దోషులను గుర్తిస్తున్నారు. ఇందులో పాలకుల పాపం ఏ మేరకో త్వరలో తేలనుంది. ఆ అమ్మాయిని కన్న తల్లిదండ్రుల దుఃఖం లోతు ఎంతో? కడుపు కోత బాధ బరువెంతో.. ఈ బాధను తీర్చే ఔషధాలు, కడుపు కోతకు తట్టుకునే పెయిన్ కిల్లర్లు, కన్నోల్ల కన్నీళ్లు ఇంకిపోయే ఆయింట్మెంట్ ఉంటే బాగుండని, విలువలు మరిచిన సమాజం ముందు ఏడ్చే బాధైనా తప్పేదనే వారి దీన వేదన అరణ్య రోదన కారాదు. ప్రభుత్వాలు ఓవైపు ఎన్ని చర్యలు చేపడుతున్నా మహిళలపై అత్యాచారాలకు అడ్డుకట్ట పడటం లేదు. మరోవైపు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుల్లో మూడొంతుల మంది నిర్దోషులుగా విడుదలవుతున్నారు. హీనమైన ఈ నేరాల్లో శిక్షలు అరకొరగా ఉండటం మరీ దారుణం.

### శిక్ష పడుతుందనే భయం లేకనే..

మన రాష్ట్రంలోని 2022లోనే కోర్టుల్లో విచారణ పూర్తయి 609 అత్యాచారాల కేసుల్లో శిక్షలు పడగా 4,486 కేసులను కొట్టేశారు. మహిళలపై నేరాలను అరికట్టడానికి రాష్ట్రంలో చేపట్టిన అనేక చర్యలు మెరుగ్గా ఉన్నప్పటికీ, అత్యాచార నిందితులకు శిక్ష విషయంలో పరిస్థితి పేలవంగా ఉందంటున్నారు. 90 శాతం కేసుల్లో నిందితులు బాధితులకు తెలిసినవారే. బంధుమిత్రులు సర్ది చెప్తుండడంతో బాధితులు పునరాలోచనలో పడటంతో కేసులు వీగిపోతున్నాయి. 2023లో రాష్ట్రంలో నమోదైన అత్యాచార కేసుల్లో 69.18శాతం మంది పెళ్లి చేసుకుంటామని మభ్యపెట్టి లైంగిక చర్యలకు పాల్పడ్డారు. ప్రతి వ్యక్తి నుండి సమాజం వరకు పాలకుల నుంచి పాలితుల వరకు మీ ఇంట్లోనే ఈ సంఘటన జరిగిందని భావించి నిందితులకు కఠినమైన శిక్షలు పడేలా పాలకులపై ఒత్తిడి పెంచడి. బాధ్యతగా వ్యవహరిస్తే ఎంత పెద్ద సమస్యనైనా పరిష్కృతం అవుతుంది. ఆధునిక టెక్నాలజీని మనిషి మనుగడకు, నైతిక విలువలు పెంపుదలకు, విచక్షణతో కూడిన ప్రవర్తనకు తోడ్పడేలా వాడుకుందాం. మహిళను ఎదగనిద్దాం.. మానవత్వాన్ని పూజిద్దాం.

# సమగ్ర కులగణనను ప్రారంభించాలి



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా అధికారంలోకి రాగానే ఓబీసీ రిజర్వేషన్లను 23 నుంచి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చింది. ఆ హామీ నిలబెట్టుకునే సమయం వచ్చింది. సమగ్ర కులగణన వెంటనే ప్రారంభించి బీసీ రిజ్వేషన్లను 42% పెంచాలి. తెలంగాణలో కొత్తగా బీసీ కమిషన్ పేరిట ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో కులగణన లేకుండా, రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే మాత్రం ప్రజలు ఒప్పుకునే పరిస్థితిలో లేరని గుర్తించాలి. బీసీల సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు కులగణన ఓ గొప్ప అవకాశంగా మారాలి. ఓబీసీ కులాల లెక్కలు లేకపోవడం వలన అనేక సార్లు బీసీలకు ఎంతో అన్యాయం జరుగుతూ ఉంది. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కంటూ ఓ క్లారిటీ వస్తుంది. కులాలవారీగా జనాభా లెక్కలు ఉన్నప్పుడే అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించే వీలు ఏర్పడుతుంది. బీసీ కులాలను ఉప కులాలుగా విభజించటం వీలవుతుంది. క్రిమిలేయర్‌ను కూడా సమర్థవంతంగా అమలుచేసే అవకాశం ఉంటుంది. కులజనగణన వలన మాత్రమే ఓబీసీ కులాలకు సమానత్వం, సామాజిక న్యాయం అందుతాయి. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచవ చ్చు. కులగణన ఈ దేశానికి ఒక దశ, దిశను నిర్దేశిస్తుంది.

### పార్లమెంట్‌లో బీసీ బిల్లు ఎప్పుడు?

గత కొన్ని సంవత్సరాలుగా బీసీలు, బీసీ బిల్లు కోసం ఉద్యమిస్తుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు. బీసీ అట్రాసిటీ చట్టం కూడా తీసుకుని వచ్చి బీసీలకు రక్షణ కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలో బీసీ జనగణన చేపట్టాలి. పంచాయతీరాజ్ వ్యవస్థలో రిజర్వేషన్లను 52 శాతం పెంచాలి. దీనిపై బీసీలంతా ఏకతాటిపై వచ్చి ఉద్యమించేలా జాతీయ బీసీ దళ్ కార్యాచరణను సిద్ధం చేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు దాటినా జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్ట సభల్లో 10 శాతం కూడా ప్రాతినిధ్యం దక్కలేదు. బీసీలు చట్ట సభల్లో అడుగు పెట్టాలంటే కేవలం రిజర్వేషన్లతోనే సాధ్యమవుతుంది. మోడీ పాలనలో బీసీ వర్గాల సంక్షేమం కోసం చేసింది ఏమీ లేదు. కేంద్రాన్ని ఎన్నిసార్లు అడిగినా బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు.

### బీసీలకు రిజర్వేషన్లను పెంచాలి

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలి. ఇంటింటి సర్వే ఎప్పుడు మొదలవుతుందా? అని తెలంగాణ ప్రజలు చూస్తూ ఉన్నారు. రిజర్వేషన్‌ను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయాల్సిందే. అప్పుడే ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుంది. రాహుల్ గాంధీ మాటకు విలువ ఇచ్చి తెలంగాణలో వేగంగా కులగణన కార్యక్రమాన్ని చేపట్టాలి. కులగణన అనేది బీసీల జన్మహక్కు. కులగణన చేపట్టకపోతే పార్టీలకతీతంగా సామూహిక నిరాహార దీక్షలు, ధర్నాలకు దిగబోతున్నాం. తరతరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతోంది.. వారిని ఇప్పటికే ఎన్నో పార్టీలు మోసం చేశాయి. దయచేసి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆ లిస్టులోకి చేరకూడదని చేతులు జోడించి వేడుకుంటున్నాము. దేశంలో 51 శాతం జనాభా ఉన్న బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు కూడా లేవు. బిహార్‌లో 5 వారాల్లోనే కులగణన చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు, సంఘాలు అందరూ ఏకమవ్వాలి. తెలంగాణలో కొత్తగా బీసీ కమిషన్ పేరిట ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బీసీ కమిషన్‌కు కొత్తగా పాలకమండలిలో రాజకీయ నాయకులతో భర్తీ చేస్తే ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంది. బీసీ కమిషన్ పాలకమండలిలో నిపుణులు లేకుండా నియామకాలు జరిపితే ఉత్పన్నమయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. కాబట్టి, ఎవరైతే బీసీల కోసం తెలంగాణలో పాటు పడుతున్నారో, గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నారో.. వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తుందని భావిస్తున్నాను.

# మాకూ కావాలి హైడ్రా..



మనిషి ప్రకృతి ముందు ఎంత అల్పుడో మొన్న కేరళలోని వయనాడ్ బీభత్సం తెలియజేస్తే.. బెజవాడ వరదలు మరోసారి కన్నెర్ర జేశాయి. ముఖ్యంగా విజయవాడ సిటీ మధ్యలో ప్రవహించే బుడమేరు నాలుగు జిల్లాల ప్రజలను బెంబేలెత్తిస్తోంది. విజయవాడ సిటీ అయితే రెండు రోజులుగా నిద్ర పోవడం లేదు. సగానికిపైనే నగరం మొత్తం నీటిలో మునిగిపోయింది. విజయవాడ శివారు గ్రామాలు, ఏరియాలు పూర్తిగా బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఇక సింగ్‌నగర్, రామకృష్ణాపురం, నందమూరినగర్, విజయవాడ వన్‌టౌన్, కృష్ణలంక, ఇబ్రహీంపట్నంలలో ఇళ్ల లోకి నీరు చేరిపోయింది. రామవరప్పాడు రైల్వే స్టేషన్ అయితే మొత్తానికి నీట మునిగింది. బుడమేరు వాగు తన విశ్వరూపాన్ని చూపిస్తోంది. దాని కట్ట తెగిపోవడంతో విజయవాడను ముంచెత్తింది. చాలామంది ప్రజలు మునిగిపోయిన ఇళ్లలోనే ఇంకా చిక్కుకుపోయారు. వారిని కాపాడటానికి కేంద్రం నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, స్పీడ్ బోట్లు, హెలికాప్టర్లు ప్రత్యేకంగా విజయవాడ చేరుకున్నాయి. ఇంతటి విధ్వంసాన్ని సృష్టించిన బుడమేరు కథేంటి. దానివరదను ఎందుకు అంచనా వేయలేకపోయారు? అనే విషయాల్లోకి వెళితే చాలా అంశాలు బయటకు వస్తాయి.

### బుడమేరు -బెజవాడ దుఃఖ దాయని

బుడమేరు అనేది మైలవరం కొండల్లో పుట్టిన ఒక పెద్ద వాగు. అయితే చరిత్రలో చాలా ఏళ్ల నుంచి దానిని నదిగానే పరిగణిస్తూ వచ్చారు. ఏడాది పొడువునా ఏదో ఒక స్థాయిలో దీన్లో నీళ్లు ఉంటాయి. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల మధ్య విస్తరించి ఉన్న అతిపెద్ద మంచినీటి సరస్సు. కొల్లేరుకు నీటిని సప్లయి చేసే అతి ముఖ్యమైన వాగుల్లో ఇది ఒకటి. పుట్టిన ప్రాంతం నుంచి దాదాపు 170 కిలోమీటర్ల దూరం ప్రవహించే బుడమేరులో ఏటా 10 వేల నుంచి 11 వేల క్యూసెక్కుల వరకు నీరు ప్రవహిస్తూ ఉంటుంది. అయితే 2005 ప్రాంతంలో వచ్చిన వర్షాలకు బుడమేరులో ఏకంగా 75 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించిందని చెబుతారు. అప్పుడే విజయవాడ చాలా వరకూ దెబ్బతింది. ఆ తరువాత 2009లో మరోసారి అలాంటి పరిస్థితే ఎదురైంది. బుడమేరు వాగు తన ప్రయాణంలో చాలా మలుపులు మెలికలు తిరుగుతూ ఉంటుంది. దానివల్ల ఎక్కువ ప్రవాహం వచ్చినపుడు అది గట్టు దాటి చుట్టూ ఉన్న ప్రాంతాలకు చేరిపోతూ ఉండేది. అందుకే ఈ నదికి బెజవాడ దుఃఖ:దాయని అని పేరు పడింది.



### 20 ఏళ్ల నిర్లక్ష్యానికి చెల్లిస్తున్న మూల్యం..

సరిగ్గా 20ఏళ్ల తర్వాత విజయవాడ నగరం ముంపుకు గురైంది. వాగులు, వంకలు ఆక్రమణకు గురైతే ప్రకృతి కన్నెర చేస్తుందని మరోసారి రుజువైంది. 20 ఏళ్ల క్రితం చేపట్టిన ఆపరేషన్ కొల్లేరు అర్థాంతరంగా నిలిచిపోవడంతో నేడు దానికి మూల్యం చెల్లించుకుంటున్నారు. బుడమేరు ఆక్రమణలే విజయవాడకు శాపంగా మారాయి. 20 ఏళ్లలో విజయవాడ నగరం ఊహించని వేగంగా విస్తరించడం, బుడమేరు ప్రవాహ మార్గాన్ని కబ్జా చేయడమే ప్రస్తుత పరిస్థితికి కారణమైంది. ఖమ్మం జిల్లాలో పుట్టే బుడమేరు ఏటా సాధారణ సీజన్‌లో గరిష్టంగా 11వేల క్యూసెక్కుల ప్రవాహంతో ప్రవహిస్తుంది. 2005లో అది 70 వేల క్యూసెక్కులకు చేరింది. బుడమేరు ప్రవాహాన్నినియంత్రించడానికి వెలగలేరు వద్ద ఓ రెగ్యులేటర్‌ను కూడా 70వ దశకంలో నిర్మించారు. వెలగలేరు మీదుగా ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, విజయవాడ రూరల్ మీదుగా నగరంలోకి ఇది ప్రవేశిస్తోంది. బుడమేరు ప్రవాహాన్ని కట్టడి చేయాలంటే దానిని మళ్లించడం ఒక్కటే మార్గమని భావించారు.

### యూటీలు సవరించకుండా

బుడమేరు ఉగ్రరూపం దాల్చినపుడు నీటి ప్రవాహానికి అనుగుణంగా పలు చోట్ల మలుపులు ఏర్పడ్డాయి. రెండు, మూడు దశాబ్దాల క్రితం నాలుగైదేళ్ల క్రితం బుడమేరుకు వరదలు వచ్చినా పంట పొలాలు మాత్రమే నీట మునిగేవి. బుడమేరు ప్రవాహంలో ఉన్న మలుపులు నీటి సహజ ప్రవాహ వేగాన్ని తగ్గించి ఊళ్లను ముంచెత్తుతున్నాయని, విజయవాడ, నిడమానూరు ప్రాంతాల్లో ఉన్న "యూ" టర్నింగ్‌లను సవరించాలని 20ఏళ్ల క్రితమే ఇరిగేషన్ శాఖ ప్రతిపాదించింది. 2008 నుంచి విజయవాడ రూరల్ మండలంలో వేగంగా నిర్మాణాలు విస్తరించాయి. రాష్ట్ర విభజన తర్వాత ఏకంగా నగరంలో మరో కొత్త ప్రాంతాలు ఏర్పడ్డాయి. విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం పరిధిలో న్యూ రాజరాజేశ్వరిపేట ఎక్స్‌టెన్షన్, నందమూరి నగర్ వంటి ప్రాంతాలు విస్తరించాయి. అంతకు ముందు అదంతా బుడమేరు పరివాహక ప్రాంతమనే సంగతిని పూర్తిగా విస్మరించారు. 2005లో చేపట్టిన బుడమేరు డైవర్షన్ పనులు పూర్తిగా అటకెక్కిన సంగతి కూడా ప్రజా ప్రతినిధులు విస్మరించారు. బుడమేరు ప్రవాహం విజయవాడ నగరంలోకి రాకుండా ఏర్పాటు చేసిన కరకట్టను 2008 నుంచి పూర్తిగా ధ్వంసం చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఈ కరకట్ట ఇప్పుడు ఆనవాళ్లు కూడా లేకుండా పోయింది. సుందరీకరణ పేరుతో నగరానికి రక్షణగా ఏర్పాటు చేసిన వ్యవస్థల్ని యథేచ్ఛగా ధ్వంసం చేశారు.

### వరద ప్రమాదం తప్పించేందుకు..

ఈ ప్రకృతి విపత్తు నుంచి గుణపాఠం నేర్చుకుని బుడమేరును అధునీకరించే దిశగా ప్రయత్నాలు సాగాలి. సాగు తాగునీటి అవసరాలకు అనుగుణంగా బుడమేరు ప్రాజెక్టును నీటి పారుదల నిపుణుల సలహా మేరకు డి.పి.ఆర్ రూపొందించి దానిని క్రియాశీలకం చెయ్యాలి. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న హైడ్రా లాంటి వ్యవస్థను ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చెయ్యాలి. రాజధాని నగరాన్ని విజయవాడ నగరాన్ని వరద ప్రమాదం నుంచి తప్పించే శాశ్వత ప్రయత్నం ప్రభుత్వం ముందున్న సవాలు. వీటిని త్వరగా అధికమించితే ప్రకృతి విపత్తుల నుంచి కొంత వరకైనా ప్రజలను రక్షించవచ్చు. కృష్ణానది కరకట్ట, బడమేరు, అధునీకరణతో పాటు విజయవాడ కాల్వలను సైతం పునరుద్ధరించాలి, పూడిక గుర్రపుడెక్కలను తొలగించి ఆ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిని తొలగిస్తేనే శాశ్వత పరిష్కారం.

## వైష్ణో దేవి భవన్ రోడ్డులో విరిగిపడిన కొండచరియలు, ఇద్దరు మహిళా భక్తులు మృతి, ఒకరికి గాయాలు



ఢిల్లీ: జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీ మాతా వైష్ణో దేవి భవన్ రోడ్డులో సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. పంచి హెలిప్యాడ్ సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో ఇద్దరు మహిళా భక్తులు మృతి చెందారు. ఒక బాలిక గాయపడింది. సంఘటన గురించి తెలిసిన వెంటనే వైష్ణో దేవి పుణ్యక్షేత్రం బోర్డు రంగంలోకి దిగి రిలీఫ్ అండ్ రెస్క్యూ వర్క్ ను ప్రారంభించారు. మరోవైపు వైష్ణో దేవి ఆలయానికి రాకపోకలపై ప్రయాణాన్ని నిషేధించలేదు. మరో మార్గం గుండా ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఆలయానికి వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయని శ్రీ మాతా వైష్ణో దేవి మందిరం బోర్డు సీఈవో ధృవీకరించారు. కొండచరియలు విరిగిపడిన సమాచారం అందిన వెంటనే పుణ్యక్షేత్రం బోర్డు విపత్తు నిర్వహణ బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. మధ్యాహ్నం 2.35 గంటలకు పంచి సమీపంలో భవనానికి మూడు కిలోమీటర్ల దూరంలో కొండచరియలు విరిగిపడ్డాయని.. దీని కారణంగా ఎగువ ఇనుప నిర్మాణంలో కొంత భాగం కూడా దెబ్బతిన్నదని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మహిళలను గురుదాస్‌పూర్‌లోని జ్ఞాన్‌పూర్ గాలి నంబర్ 2 నివాసి సుదర్శన్ భార్య సప్న , యుపిలోని కాన్పూర్‌లో నివసిస్తున్న నేహాగా గుర్తించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా హిమకోటి రహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. పాత సంజిచాట్ మార్గం గుండా ప్రయాణం కొనసాగుతుంది.

వర్షం కారణంగా విరిగిపడిన కొండచరియలు

అంతకుముందు ఆగష్టు 15 న దక్షిణ డియోరీ సమీపంలోని శ్రీ మాతా వైష్ణో దేవి యాత్ర మార్గంలో కొండచరియలు విరిగిపడి, యాత్రికుల కోసం పవిత్ర ఆలయానికి ప్రయాణానికి తాత్కాలికంగా అంతరాయం కలిగింది. ఈ ప్రాంతంలో భారీ వర్షాల మధ్య ఈ ఘటన జరిగింది. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

ఘటన అనంతరం రోడ్డుపై నిలిచిపోయిన భక్తుల రాకపోకలు

ప్రతికూల వాతావరణం కారణంగానే కొండచరియలు విరిగిపడినట్లు చెబుతున్నారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో ఈ కొండచరియలు విరిగిపడ్డాయి. రానున్న రెండు వారాల పాటు ఈ ప్రాంతంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఘటన జరిగిన సమయంలో రోడ్డుపై భక్తుల రద్దీ లేకపోవటం ఊరటనిచ్చే అంశం. ప్రస్తుతం కొండచరియలు విరిగిపడిన రహదారిపై భక్తుల రాకపోకలను నిలిపివేశారు.

ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి

యాత్ర సమయంలో భక్తులందరూ అప్రమత్తంగా ఉండాలని, రహదారి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కొండచరియలు విరిగిపడటంతో రోడ్డుపై ఉన్న చెత్తను తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. చెత్తను తొలగించిన తర్వాత ఒకసారి తనిఖీ చేస్తారు. ఆ తర్వాత రోడ్డు తెరవడంపై నిర్ణయం తీసుకోనున్నారు.

## చిన్నారి అంతులేని ధైర్యం : కన్నీటి పర్యంతమైన పోలీస్ ఆఫీసర్



చిన్న వయసులో అరుదైన కేన్సర్‌తో పోరాడుతూ తన కల నెరవేర్చుకోవాలని ఆశపడింది టెక్సాస్‌కు చెందిన ఆరేళ్ల చిన్నారి అబిగైల్ అరియాస్. ఆరేళ్ల వయసులో ఏళ్ల గౌరవ పోలీసు అధికారిగా ప్రమాణం చేస్తూ అక్కడున్నవారందరి గుండెల్ని బరువెక్కించింది. అంతేకాదు ఆమెతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న టెక్సాస్‌లోని ఫ్రీ పోర్ట్ అధికారి కంటతడి పెట్టిన వీడియో సంచలనంగా మారింది. అసలు స్టోరీ ఏంటంటే. 2012, జూన్ 28న రూబెన్ , ఇలీన్ అరియాస్‌లకు అబిగైల్ అరియాస్ జన్మించింది. అబిగైల్‌కు ఏతాన్‌కు అనే అన్నయ్య కూడా ఉన్నాడు. ఎంతో సంతోషంగా జీవితం కొనసాగుతున్న తరుణంలో 2017లో, అరియాస్‌కు ఫోర్త్ స్టేజ్ విల్మ్స్ ట్యూమర్ అనే అరుదైన కిడ్నీ కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇలాంటి కేన్సర్‌లో పిల్లల్లోనే ఎక్కువ కనిపిస్తుంది. చికిత్సలో భాగంగా ఆ చిన్నారి ఒకటీ రెండూ కాదు, ఏకంగా 90 రౌండ్ల కీమోథెరపీలను, దాని సైడ్ ఎఫెక్ట్స్‌ను ధైర్యంగా కనిపించింది. కానీ ఆరు నెలలకే కేన్సర్‌మళ్లీ తిరగ బెట్టింది. 2018లో ఊపిరితిత్తులకు పాకింది. చివరకు ఈ మహమ్మారి ముందు అబిగైల్ అరియాస్ ధైర్యం ఓడిపోయింది. 2019, నవంబరులో ఆమె కన్నుమూసింది. కానీ చనిపోయే సమయంలో కూడా అంతే నిబ్బరంగా ఉండటం అందర్నీ ఆశ్చర్యపర్చింది. చాలా చిన్నవయసులో అంతటి నిబ్బరాన్నిచూపించిన ఆమె మరణంతో అందరూ శోకసంద్రంలో మునిగిపోయారు. అయితే చనిపోవడానికి ముందు తన కలను సాకారం చేసుకునే క్రమంలో 2019 ఫిబ్రవరిలో అబిగైల్ ఫిబ్రవరిలో గౌరవ ఫ్రీపోర్ట్ అధికారిగా ప్రమాణ స్వీకారం చేసింది. అద్భుతమైన చిరువ్వుతో మొత్తం డిపార్ట్‌మెంట్‌నే ఆకట్టుకుంది. ముఖ్యంగా పోలీస్ యూనిఫాం ధరించి అరియాస్ 758 పోలీస్‌ఆఫీసర్‌గా ధైర్యంగా తన సంఘాన్ని రక్షిస్తానని ,సేవ చేస్తానని వాగ్దానం చేసింది. ఈ? సందర్భంగా ఫ్రీపోర్ట్ పోలీస్ చీఫ్ రేమండ్ గారివే కన్నీటి పర్యంతమైనారు.నా ఆమె జ్ఞాపకాలను శాశ్వతంగా పదిలపర్చుకున్నారు. ఆమె మనోధైర్యం, జీవితం పట్ల ఆమెకున్న స్ఫూర్తి ఫ్రీపోర్ట్ నుంచి అమెరికాలోని పోలీసు డిపార్ట్‌మెంట్‌లకు దాకా చేరింది. ఆమె కోసం ప్రార్థనలు చేశారు. పాటలు పాడారు. వరల్డ్ సిరీస్ గేమ్ 1కి ముందు ఆమె హ్యూస్టన్ ఆస్ట్రోస్ స్టార్ జోస్ అల్టువేని కలుసుకుంది. ఆమె చనిపోయిన తరువాత పోలీస్ చీఫ్ రేమండ్ గారివే సోషల్ మీడియాలో సంతాపం తెలిపారు. ఆఫీసర్ 758 కేన్సర్ ఫైట్ ఫౌండేషన్ కేన్సర్‌తో బాధపడుతున్న చిన్నారుల కోరికలను తీర్చేందుకు కృషి చేస్తోంది.

## కులగణన సన్నితమైన అంశం, రాజకీయాలకు వాడొద్దు: ఆర్ఎస్ఎస్



ఢిల్లీ: దేశంలో కులగణనపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కీలక వ్యాఖ్యలు చేసింది. కులగణన సున్నితమైన అంశమని పేర్కొంది. అయితే దీనిని ఎన్నికల ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని తెలిపింది. ఈ మేరకు కేరళలోని పాలక్కాడ్‌లో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ జాతీయ స్థాయి సమన్వయ సమావేశాల్లో సంస్థ ప్రతినిధి సునీల్ అంబేకర్ మాట్లాడుతూ.. కులగణ జాతీయ ఐక్యత, సమగ్రతకు చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు. 'కుల గణన అనేది చాలా సున్నితమైన అంశం. దీనిని చాలా తీవ్రంగా పరిగణించాలి. కొన్నిసార్లు ప్రభుత్వాలు డేటా అవసరం కోసం దీనిని చేపట్టవచ్చు. అయితే ఇదికేవలం ఆ వర్గాలు కులాల సంక్షేమం కోసం మాత్రమే ఉండాలి. కానీ.. కుల గణనలను ఎన్నికల ప్రచారాల కోసం వినియోగించకూడదు' అని అన్నారు. ఈ అంశంపై తీవ్రమైన చర్చల మధ్య, కుల గణనపై ఆర్ఎస్ఎస్ తన వైఖరిని స్పష్టం చేసింది. ప్రభుత్వం దేశవ్యాప్తంగా కసరత్తును నిర్వహించడాన్ని తాము వ్యతిరేకించడం లేదని పేర్కొంది. 'ఇటీవల కాలంలో కులగణన అంశం మరోసారి వార్తల్లోకి వచ్చింది. దీనిని పూర్తిగా సమాజహితానికే వాడతారని భావిస్తున్నాం. వీటిని నిర్వహించే క్రమంలో అన్నిపక్షాలు సామాజిక సమగ్రత దెబ్బతినకుండా చూసుకోవాలి' అని పేర్కొన్నారు.

## గవర్నర్ పదవి రద్దు చేయాలి: అభిషేక్ సింఘ్వీ



ఢిల్లీ: పలు రాష్ట్రాల్లో అధికార ప్రభుత్వం, గవర్నర్ మధ్య విభేదాలు కొనసాగుతున్న క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాల్లో గవర్నర్ పదవిని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. అలా కానీ పక్షంలో ఎటువంటి రాజకీయలకు సంబంధం లేని ఉన్నతస్థాయి వ్యక్తులను మాత్రమే ఏకాభిప్రాయంతో నియమించాలని డిమాండ్ చేశారాయన. తాజాగా ఆయన పీటీఐ ఇంటర్వ్యూలో పాల్గొని మాట్లాడారు. "ఈ ప్రభుత్వం అతిపెద్ద వైఫల్యం ఏమిటంటే.. ప్రతీ సంస్థను కించపర్చటం, దాని విలువ తగ్గించటం. కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు రెండో చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా వ్యవహరించిన సందర్భాలు చాలా ఉన్నాయి. అందుకే గవర్నర్ పదవిని పూర్తిగా రద్దు చేయాలి. లేదంటే రాజకీయలకు సంబంధంలేని వ్యక్తిని మాత్రమే నియమించాలి. ఒకవేళ రాష్ట్ర ముఖ్యమంత్రికి, గవర్నర్‌కు మధ్య విభేదాలు తలెత్తితే వెంటనే గవర్నర్‌ను తెలగించాలి. ఎందుకంటే ఎన్నికల ప్రకియలో ప్రజలు ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారు కానీ గవర్నర్ కాదు. ప్రస్తుతం గవర్నర్ల తీరు వల్ల పరిపాలన కష్టంగా మారుతోంది. ప్రభుత్వం చేసని కొన్ని ముఖ్యమైన బిల్లులను గవర్నర్లు ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారు" అని అన్నారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రభుత్వానికి, గవర్నర్ మధ్య వివాదాలు చెలరేగుతున్న నేపథ్యంలో అభిషేక్ మను సింఘ్వీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయంశంగా మారాయి. మరోవైపు.. సింఘ్వీ ఇటీవల తెలంగాణ రాజ్యసభ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## జగన్ లో అంత మార్పు తెచ్చిన ఆ ఎంపీ ఎవరు ?



జగన్ అంటే జగమొండి అని చెబుతారు. ఆయన మాటే శాసనం. ఆయన ఏది చెబితే అది జరగాల్సిందే. ఆయనను కాదన్న వారు వైసీపీలో ఉండలేరు. ఇక తనను చూసి జనాలు ఓట్లేస్తారు అని జగన్ అనుకుంటారు. ఎవరు ఉన్నా పోయినా లెక్క చేయరు. అలాంటి జగన్ మాత్రం తన వైఖరికి భిన్నంగా బాగా తగ్గారు అన్నది ఒక ప్రచారంగా ఉంది. ఆయన అలా తగ్గి కొన్ని హామీలు కూడా ఇచ్చారు అని అంటున్నారు. మరి అంతలా జగన్ ని తగ్గించి తన హామీలను మెప్పించుకున్నా ఆ ఎంపీ ఎవరూ అన్న చర్చ అయితే ప్రస్తుతం సాగుతోంది. ఆయన ఎవరో కాదు రాజ్యసభ ఎంపీ గొల్ల బాబూరావు. ఆయన పేరు మొదటి నుంచి జంపింగ్ జాబితాలో వినిపిస్తూనే ఉంది. ఉమ్మడి విశాఖ జిల్లాలోని పాయకరావు పేట నుంచి ముమ్మారు ఎమ్మెల్యేగా గెలిచిన బాబూరావుని జగన్ ఇదే ఏడాది రాజ్యసభకు పంపి ఆ ప్లేస్ లో శ్రీకాకుళానికి చెందిన రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులుకు టికెట్ ఇచ్చారు. ఒక విధంగా బాబూరావుకు ఇది ప్రమోషన్ కింద లెక్క. 2030 దాకా ఆయన పదవికి ఢోకా అయితే లేదు. ఒకవేళ ఆయనకు ఎమ్మెల్యే టికెట్ దక్కి ఉంటే టీడీపీ కూటమి వేవ్ లో ఓటమి చెందేవారు అని అంటున్నారు. అలా ఆయన లక్కీ అని కూడా చెప్పుకున్నారు. అయినా సరే బాబూరావులో తీవ్రమైన అసంతృప్తి గూడు కట్టుకుని ఉందిట. దానికి కారణం రాజ్యసభలో పార్టీ తరపున నియామకాలలో ఆయనకు అవకాశాలు లేవు. ఇక ఏ మీడియా మీటింగ్ అయినా ఆయన మాట్లాడేందుకు కూడా చాన్స్ ఇవ్వడంలేదు. అంతే కాదు అధినేతతో అపాయింట్మెంట్ కూడా పార్టీ ఓడినా దక్కడం లేదు అన్నది మరో బాధ. ఇక తన వారసుడిగా కుమారుడికి పాయకరావుపేట టికెట్ ఇవ్వాలన్నది ఆయన డిమాండ్. ఇవేమీ నెరవేరేవి కావు అని ఇక వైసీపీలో దక్కిన ఈ రాజ్యసభ గౌరవంతో వేరే పార్టీలోకి షిఫ్ట్ కావాలని ఆయన అనుకున్నారు అని చెబుతారు. ఇక జగన్ రాజ్యసభ ఎంపీలతో అర్జంటుగా తాజాగా ఒక సమావేశం ఏర్పాటు చేస్తే దానికి గొల్ల బాబూరావు డుమ్మా కొట్టారు అని కూడా వార్తలు వినిపించాయి. ఈ మొత్తం పరిణామాల నేపథ్యం నుంచి చూసినపుడు జగన్ ఆయనతో నేరుగా ఫోన్ కలిపారు అని ప్రచారం సాగుతోంది. సాధారణంగా జగన్ ఎవరికీ ఫోన్ చేయరు. అయితే బాబూరావు ఆలోచనలు అసంతృప్తి అన్నీ పార్టీ నేతలు జగన్ దృష్టిలో పెట్టడంతో ఆయన హడావుడిగా ఫోన్ చేసి మరీ బాబూరావుతో అన్నీ చర్చించారు అని అంటున్నారు బాబూరావు డిమాండ్లకు ఓకే చెప్పడమే కాకుండా ఆయనకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారని ప్రచారం సాగుతోంది. దాంతో పాయకరావుపేటలో బాబూరావు కుమారుడికి టికెట్ ఇస్తున్నారు అన్న మాట. అలాగే వైసీపీ ముఖ్య నేతలతో పాటు మీడియాలో బాబూరావు ఇక మీదట కనిపిస్తారు అని అంటున్నారు. అలాగే బాబూరావుకు పార్టీ పదవులలో ప్రాధాన్యత ఉంటుందని అంటున్నారు. మొత్తానికి జగన్ నేను ఇంతే తగ్గేది లేదు అన్న వైఖరి నుంచి ఆయనను మార్చి తన దారిలోకి తెచ్చుకున్న బాబూరావు ఇపుడు హాట్ టాపిక్ అయిపోయారు అని అంటున్నారు. మొత్తానికి జగన్ పార్టీ ఎంపీల విషయంలో వారిని కాపాడుకునేందుకు వరసగా మెట్లు దిగి వచ్చారు అని అంటున్నారు. పార్టీ అధినేత అంతే ఇలాగే చేయాలని కూడా అంటున్నారు.

## ఎటుచూసినా వరద.. హైడ్రా అవసరమేంటో ఇప్పుడు తెలుస్తోందా?



తెలుగు రాష్ట్రాలను వర్షాలు ముంచెత్తుతున్నాయి.. వరదలు చుట్టుముట్టేస్తున్నాయి.. నదులు.. చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఎక్కడికక్కడ జన జీవనం స్తంభించిపోయింది. విజయవాడ వంటి చోట్ల ప్రజలు బయటకు రావడమే కష్టం అయింది. ఇక ఇళ్లలోకి నీరు చేరిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి.

హైదరాబాద్ సేఫ్

వాస్తవానికి తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండతో పాటు మహబూబ్ నగర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఖమ్మం అయితే అతలాకుతలం అవుతోంది. మరోవైపు ఉమ్మడి వరంగల్ లో అటవీ విస్తీర్ణం అధికంగా ఉండే మహబూబాబాద్ కూడా వరదలతో అల్లాడుతోంది. వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అయితే, విచిత్రంగా హైదరాబాద్ కు వర్ష ప్రభావం పెద్దగా లేదు. నగరంలో వర్షాలు కురిసినా అన్ని ప్రాంతాల్లోనూ సమంగా లేదు. ఉదాహరణకు జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆదివారం రాత్రి వర్షం ముంచెత్తినా.. ఖైరతాబాద్ కు వచ్చేసరికి అంత ప్రభావం లేదు. ఇక శివారు ప్రాంతాల్లోనూ వర్షం తీవ్రత తక్కువే.

ముంచెత్తితే.. ఆక్రమణలదే పాపం

హైదరాబాద్ లో నాలుగేళ్ల కిందట అక్టోబరు నెలలో భారీ వరదలు వచ్చాయి. దీంతో నగరం అతలాకుతలం అయింది. పలువురు ప్రాణాలు కోల్పోయారు. అప్పా చెరువులో కొందరు ఆక్రమణలకు పాల్పడి.. షెడ్ లు అని చెప్పి ఏకంగా బిల్డింగ్ లే కట్టారు. దీంతో నీరు ఎటూ వెళ్లలేక జనావాసాలను ముంచెత్తింది. ఇక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇక చెరువులు, నాలాల్లో ఇలాంటి ఆక్రమణలు ఎన్నెన్నో..? ఈ నేపథ్యంలోనే ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా రంగంలోకి దిగింది. ఫుల్ పవర్స్ తో, కమిషనర్ రంగనాథ్ సారథ్యంలో దూసుకెళ్తున్న హైడ్రా అక్రమార్కుల పనిపడుతోంది. చెరువుల శిఖం భూములు, బఫర్ జోన్ లలో నిర్మాణాలను కూల్చివేస్తోంది.

వరదలు హైదరాబాద్ లో వచ్చి ఉంటే...

నాలుగేళ్ల కిందటిలా హైదరాబాద్ లో వచ్చినట్లు కానీ.. ఖమ్మం, వరంగల్ లో ప్రస్తుత తరహాలో కానీ వరదలు హైదరాబాద్ లో వచ్చి ఉంటే పరిస్థితీ.. ఖమ్మం, వరంగల్ లో ప్రస్తుత తరహాలో కానీ వరదలు హైదరాబాద్ లో వచ్చి ఉంటే పతి ఏమిటన్నది చర్చనీయాంశమే. అసలే ఆక్రమణలతో కుంచించుకుపోయిన చెరువులు, నాలాలతో రాజధాని అల్లాడేది. ఆస్తి నష్టం, ప్రాణ నష్టం ఎంత ఉండేదో చెప్పలేని పరిస్థితి. దీంతోనే ఇప్పుడు అందరూ హైడ్రా చర్యలను సమర్థిస్తున్నారు. ఈ ఏడాదిలో మరో నెల రోజుల వరకు ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉంది. అప్పటిలోగా హైడ్రా గనుక ఆక్రమణలు తొలగిస్తే ముప్పు తప్పుతుంది.

## రాజకీయాల్లో కొత్త ఆశాకిరణం.. పవన్ కల్యాన్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్.. ఆ పేరు వింటే ఒక వైబ్రేషన్. అది సినిమాల్లో అయినా రాజకీయాల్లో అయినా.. సినిమాల్లోకి రాకముందు చిరంజీవి తమ్ముడిగానే తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కొణిదల కల్యాణ్ ఆ తర్వాత తన పవర్ ఏమిటో చూపి పవన్ కల్యాణ్‌గా మారారు.

తన రాజకీయ భవిష్యత్తు కంటే..



ఆయన తన సినిమాలోని ఓ డైలాగ్ మాదిరి.. సినిమాల్లోనూ, రాజకీయాల్లోనూ ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలిసినవాడు. అందుకే సమయం వచ్చినప్పుడు ఆవేశాన్ని ప్రదర్శించినా కొన్నిసార్లు సంయ మనం కూడా పాటించారు. ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, తన పార్టీనే అధికారంలోకి రావాలని లేదా వీలైనన్ని ఎక్కువ సీట్లు తీసుకుని కింగ్ మేకర్ పాత్ర పోషించాలని అనుకుంటారు. కానీ తన రాజకీయ భవిష్యత్తు కంటే ఏపీ ప్రజల భవితే ముఖ్యమనుకుని త్యాగానికి తానే ముందుకొచ్చి 21 సీట్లలోనే పోటీకి సిద్ధపడ్డారు. దీనిపై సొంతపార్టీ నేతల నుంచి అభిమానుల నుండి అసంతృప్తి వ్యక్తమైనా పట్టించుకోలేదు. ఎన్నికల్లో పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ సీట్లలోనూ తన పార్టీ ఒక్కటంటే ఒక్క సీటు ఓడిపోలేదు. పవన్ స్టామినా అంటే ఏమిటి అన్నది ఎన్నికల ఫలితాల తర్వాతే తెలిసింది. పవన్ కల్యాణ్ అనే వ్యక్తి పూనుకోకపోతే ఏపీలో కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించేది కాదు అంటే అతిశయోక్తి కాదు.

ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నా..

2019 ఎన్నికల్లో గాజువాక, భీమవరం రెండు చోట్లా ఓడిపోయారు. రాజకీయాలకు స్వస్తి పలికి సినిమాలు చేస్తే కూర్చున్న చోటే కోట్ల రూపాయల సంపాదన వచ్చే అవకాశం ఉన్నది. కానీ తన ఆర్థిక అవసరాల కోసం కొన్ని సినిమాలు అంగీకరించారు. సినిమాలు తన వృత్తి అంటూనే.. తన లక్ష్య సాధనపైనే దృష్టి సారించారు. ఓటమి నేర్పిన పాఠాల నుంచే గెలుపునకు బాటలు వేశారు.. కొద్ది రోజుల్లోనే దాని నుంచి తేరుకుని మళ్లీ పోరాటం ప్రారంభించారు. కామన్ మ్యాన్ ఆలోచనలకు తగ్గట్లుగా నడుచుకోవడంలో జనసేనాని సక్సెస్ అయ్యారు. ఆయన గెలుపు.. ఏపీకి ప్రగతికి మలుపు. ప్రధాని అన్నట్లు పవన్ అంటే సునామీ. కూటమి ఏర్పాటులో కర్త, కర్మ, క్రియా అంతా తానై నడిపించాడని ఆయనను ప్రశంసించారు.

ఎన్నికల వరకే రాజకీయాలంటూ..

ప్రభుత్వాన్ని మార్చాలని 2021లోనే ఆయన ఎప్పుడైతే నిర్ణయించుకున్నారో.. ఇప్పటం సభలోనే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని కీలక ప్రకటన చేశారు. దానికి కొనసాగింపుగానే చంద్రబాబు అరెస్టు సమయంలో రాజమహేంద్రవరం జైలులో ఆయనను పరామర్శించి అక్కడే టీడీపీతో పొత్తు పెట్టుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశారు. రాజకీయాల్లో టైమింగ్ అన్నది ఎంత ముఖ్యమో పవన్ ఆ ప్రకటన ద్వారా చూపెట్టారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కానీ చంద్రబాబు అరెస్టు తర్వాత ప్రజాగ్రహాన్ని చూసిన పవన్ ప్రజలు ఏం కోరుకుంటున్నారో పక్కా గా అంచనా వేశారు. జన నాడి పట్టుకున్న జనసేనాని నిర్ణయం ఫలితాల నాడు అందరికీ కనిపించింది. గెలిచిన తర్వాత చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో పవన్‌కు డిప్యూటీ సీఎంగా సముచిత స్థానం కల్పించారు. 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి'తో అరం గేట్రం చేసిన తనను డిప్యూటీ సీఎం స్థాయికి తీసుకొచ్చిన జనాలను తిరిగి ఏదైనా చేయాలన్న సంకల్పం జనసేనానిలో నిత్యం ఉంటుంది. అందుకే తనకు ఇష్టమైన గ్రామీణాభివృద్ధి శాఖను తీసుకుని తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని తర్వాత ప్రజాసేవకే తన ప్రథమ ప్రాధాన్యం అన్నట్లు నిత్యం ప్రజలను కలుస్తున్నారు. వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. వారి విజ్ఞప్తులను స్వీకరిస్తున్నారు. పరిష్కారం కోసం పనిచేస్తున్నారు. 'ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాధికారం అనేది మాస్టర్ కీ' అన్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆలోచనలను తన రాజకీయ జీవితంలో అనుసరించి విజయవంతమయ్యి ముందుకు సాగుతున్న పవన్ కల్యాణ్ ఇంకా ఎన్నో సాధించాలని కోరుకుంటూ.. జన్మదిన శుభాకాంక్షలు..




# తమన్నా కిల్లర్ ఫోజ్

మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా భాటియా సినిమాలు వెబ్ సిరీస్ లలో నటిస్తూ కెరీర్ ని బ్యాలెన్స్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే %-%జైలర్%-% లాంటి బ్లాక్ బస్టర్ చిత్రంలోను తమన్నా నటించింది. ఇక ఈ భామ సోషల్ మీడియాల్లో నిరంతరం అద్భుతమైన ఫోటోషూట్లను షేర్ చేస్తుంటే అవి ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. తాజాగా %-%గ్రాజియా కవర్ షూట్%-%లో తమన్నా స్పెషల్ లుక్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఈ ఫోటోలను షేర్ చేసిన క్షణాల్లో నెట్ లో వైరల్ గా మారాయి. తమన్నా తాజా పోటోషూట్ లో ఎలిజబెత్ టేలర్ ని తలపిస్తోంది. మిల్కీ తన దేహశిరులకు తగినట్టుగా చెక్డ్ డిజైనర్ లుక్ ని ఎంపిక చేసుకుంది. కాటుక కళ్లు, లైట్ లిప్ కలర్ తో యూనిక్ గా కనిపిస్తోంది. బ్యాక్ గ్రౌండ్ లో సెట్ చేసిన మెటీరియల్ యాంబియెన్స్ దీనిని మరింత అందంగా ఎలివేట్ చేస్తున్న సంగతి తెలిసిందే. మీరు చూడనివి 5000 ఫోటోలు ఉన్నాయి: ఇటీవల కొంతకాలంగా నటుడు విజయ్ వర్మ- తమన్నా భాటియా ప్రేమాయణం గురించి మీడియాలో కథనాలొస్తున్న సంగతి తెలిసిందే. విజయ్ తక్కువ సమయంలో తమన్నాతో తన రిలేషన్ గురించి ఎందుకు బహిరంగపరిచాడో వెల్లడించాడు. %--%మేం కలిసి సమయాన్ని గడపడానికి ఇష్టపడితే ..ఒకరినొకరు ఇష్టపడితే, ఈ విషయాన్ని దాచాల్సిన అవసరం లేదు. సంబంధాన్ని దాచడానికి చాలా ప్రయత్నం అవసరం. మేం చేయలేం. కలిసి బయటకు వెళ్లాలి. నేను పంజరంలో ఉండాలనుకోలేదు%--% అని అన్నారు. కొన్ని విషయాలు దాచాను. నా వద్ద 5,000 కంటే ఎక్కువ ఫోటోలు మా బంధానికి సంబంధించినవి ఎవరూ చూడనివి ఉన్నాయని విజయ్ వర్మ అన్నారు. హృదయానికి దగ్గరగా ఉన్న వాటినిసోషల్ మీడియాలో షేర్ చేయలేదని చెప్పారు. విజయ్ వర్మ - తమన్నా భాటియా లస్ట్ స్టోరీస్ 2 సెట్‌లో ప్రేమలో పడ్డారు. అంతకుముందు నలుగురు వ్యక్తులు మాత్రమే హాజరైన షో ర్యాప్-అప్ పార్టీలో తమన్నాకు లవ్ ఎక్స్ ప్రెస్ చేసానని విజయ్ తెలిపారు.




# అషు.. ఇంతకంటే ఘాటైన లుక్ మరొకటి ఉంటుందా?



ఆషురెడ్డి ప్రస్తుతం సోషల్ మీడియాలో తన గ్లామర్‌తో అందరినీ ఆకర్షిస్తోంది. మొదట జూనియర్ సమంతగా పాపులర్ అయిన ఆషురెడ్డి, ఇప్పుడు తన ప్రత్యేకమైన స్టైల్‌తో, ఆహార్యంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్‌కి ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తోంది. ఆషు తన మొదటి రోజుల్లో షార్ట్ వీడియోలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది, ఆ తర్వాత టెలివిజన్ షోలలో పాల్గొని పేరు పొందింది. రెండు సార్లు బిగ్ బాస్ షోలో పాల్గొనడంతో ఆమె క్రేజ్ మరింత పెరిగింది. ఆ షో తర్వాత ఆషు ఓటీటీ, టీవీ షోలలో హోస్ట్‌గా రాణించింది. తన నమ్మకాన్ని మరింతగా పెంచుకున్న ఆమె, సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్‌తో రోజూ కనెక్ట్ అవుతూ హాట్ ఫోటోషూట్స్‌తో అభిమానులను మెప్పిస్తోంది. ఆర్జీవీతో చేసిన బోల్డ్ ఇంటర్వ్యూ ఆమెకు ఊహించని గుర్తింపు తెచ్చింది. అలాగే ఆమె ఇమేజ్‌ను పూర్తిగా మార్చింది. కెరీర్ ప్రారంభంలో బొద్దుగా కనిపించిన ఆషు, ఇప్పుడు స్లిమ్ లుక్‌లోకి మారి, బాలీవుడ్ నాయికలతో పోటీ చేసే రేంజ్‌లో గ్లామర్ ప్రదర్శన చేస్తోంది. ఆషు తాజాగా రెడ్ కలర్ బ్లేజర్ లో పోజులు ఇచ్చిన విధానం స్టన్ అయ్యేలా చేస్తోంది, ఆ ఫోటోలని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఆమె గ్లామర్ ఫోజులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలు చూసిన అభిమానులు ఆమె ఏంజిల్ లా ఉందని కామెంట్ చేస్తున్నారు. ఆషురెడ్డి ఇప్పుడు టాలెంట్‌తో పాటు గ్లామర్ షోలోనూ తన ప్రత్యేకతను చూపిస్తూ అలరిస్తోంది. ప్రస్తుతం ఆమె సూపర్ హీరో కాన్సెప్ట్ మీద తెరకెక్కుతున్న "ఏ మాస్టర్ పీస్" అనే సినిమాలో నటిస్తోంది. మరికొన్ని సినిమాలు డిస్కషన్ స్టేజ్‌లో ఉన్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి.





# మేఘా ఆకాష్ అందం.. ఏంజెల్ కంటే ఎక్కువే..

మెఘా ఆకాష్ తన వ్యక్తిగత జీవితంలో ఓ కొత్త అడుగు వేయబోతోంది. చాలా.కాలంగా ప్రేమలో ఉన్న ఈ బ్యూటీ ఎప్పుడు కూడా ప్రేమ విషయాన్ని బయటకు లీక్ చేయలేదు. ఇక ఆమె ప్రియుడు సాయి విష్ణుతో నిశ్చితార్థం జరుపుకుంది. ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగింది. ఆ వేడుక తర్వాత అమ్మడు బ్యాచిలర్ పార్టీ కోసం శ్రీలంకకు వెళ్ళింది. మెఘా ట్రిప్‌కు సంబంధించిన అనేక ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తన అభిమానులతో ఆనందాన్ని పంచుకుంటోంది. శ్రీలంకలోని ఆ అందమైన దీవిలో మెఘా చేస్తున్న సరదా ప్రయాణం అభిమానులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఆమె శ్రీలంకలోని అందమైన లొకేషన్స్ లో దిగిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. తాజాగా మెఘా ఆకాష్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలో, ఆమె ఒంటి మీద తెల్లని షోల్డర్ డ్రాప్ డ్రెస్ ధరించి ఎంతో అందంగా





కనిపించింది. ఆ లుక్‌తో పాటు చేతిలో కోల్డ్ డ్రింక్, హెయిర్ స్టైల్‌కి చక్కగా సరిపోయే పూలతో మెఘా బ్రైడ్ మూడ్ లో ఉన్నట్లుగా కనిపిస్తుంది. మెరిసే చర్మం, గ్లామరస్ మేకప్ ఆమెకు మరింత అందాన్ని జోడించింది. ఈ ఫొటోలో మెఘా ఒక దేవతలా కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. మెఘా తన స్నేహితులతో కలిసి శ్రీలంకలో ఓ బ్యాచిలర్ పార్టీ కూడా ఎంజాయ్ చేసింది. ఆ ట్రిప్ లో కూడా చాలా సరదాగా గడిపిందని ఫొటోలు, వీడియోలు ద్వారా తెలియజేస్తోంది. ఇక మెఘా ఆకాష్ సినిమా కెరీర్ విషయానికి వస్తే.. తెలుగు ప్రేక్షకులకు "లై" మరియు "చల్ మోహన్ రంగ" వంటి చిత్రాల ద్వారా బాగా పరిచయం అయ్యింది. ఆమె తన నటనతోనే కాకుండా తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె వ్యక్తిగత జీవితంలో జరిగుతున్న ఈ మార్పులు ఆమె అభిమానులను మరింత ఆకట్టుకుంటున్నాయి. ఇక పెళ్లి తరువాత అమ్మడు మళ్ళీ సినిమాల్లో నటిస్తుందో లేదో చూడాలి. ఆ మధ్య ఒక వెబ్ సీరీస్ తో బిజీగా ఉన్నట్లు చెప్పింది. అలాగే రెండు సినిమాలు కూడా లైన్ లో ఉన్నట్లు వివరణ ఇచ్చింది. మరి ఆ ప్రాజెక్టులపై అప్డేట్స్ ఎప్పుడు వస్తాయో చూడాలి.